25-09Pg1exHMNWJQE.qxd:25-09Pg1exHMNWJQE.qxd 1/1/02 6:32 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

25-9-2026 శుక్రవారం సంపుటి: 32 సంచిక: 236 పేజీలు: 16 వెల: 6.50



అంబటి రాంబాబుకు ఇడి నోటీసులు

నేటి ఉదయం 10.30గం.కు రావాలని ఆదేశం 3

భోగాపురంలో ల్యాండింగ్‌కు బ్రేక్

నాగ్‌పూర్‌కు విమానం దారి మళ్లింపు




ఉత్తరాంధ్రలో గురువారం కురిసిన భారీ వర్షానికి పొంగిపొర్లుతున్న వాగు

# కుండపోత

- ఉత్తరాంధ్రను ముంచెత్తిన వర్షాలు
- రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపిలేని వాన
- విశాఖలో అత్యధికంగా 24సెం.మీ వర్షపాతం
- కాకినాడ, విజయనగరంలో 13సెం.మీ
- అల్లూరి జిల్లాలో విరిగిపడ్డ కొండచరియలు
- శ్రీరంగపట్నంలో పొంగిన బురద కాలువ
- బుడమేరకు వరద పోటు... విజయవాడకు ముప్పు
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- చెరువులకు గండ్లు, జనావాసాల్లోకి వరద
- లోతట్టు ప్రాంతాలు జలమయం
- పలుప్రాంతాల్లో నీటిమునిగిన పంటలు
- వరదలు, కరెంట్ షాక్‌తో 8 మంది మృతి
- గోదావరికి వరద ముప్పు: సిడబ్ల్యుసి హెచ్చరిక

**న్యూస్ నెట్ వర్క్, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** తీరం దాటిన వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. గురువారం వేకువజాము నుంచి కురిసిన కుండపోత వర్షానికి విశాఖపట్నం నగరం అతలాకుతలమైంది. విశాఖ నగరంలో అత్యధికంగా రికార్డు స్థాయిలో ఏకంగా 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే విశాఖ ఎయిర్‌పోర్ట్ పరిసరాల్లో 18 సెం.మీ, కాకినాడలో 13 సెం.మీ, విజయనగరంలో 13 సెం.మీ మేర భారీ వర్షపాతం రికార్డయింది. అటు కళింగపట్నంలో 5 సెం.మీ, తునిలో 5 సెం.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానతో నగరంలోని ప్రధాన రహదారులు చెరువులను తలపి స్తుండగా, పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకు న్నాయి. విశాఖ విమానాశ్రయం రన్‌వే పరిసరాల్లోకి భారీగా వర్షపు నీరు చేరడంతో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ తీవ్రంగా స్తంభించింది.

డ్రైనేజీలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాకి నాడ, విజయనగరం జిల్లాల్లోనూ విస్తారంగా కురుస్తున్న వానలకు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. విపత్తు నిర్వహణ సంస్థ, జివిఎంసి సిబ్బంది రంగంలోకి దిగి మోటార్ల సాయంతో రోడ్లపై నిలిచిన వరద నీటిని తొలగిస్తున్నారు. రాగల కొన్ని గంటల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో మరింత వర్షం కురిసే అవకాశమున్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లనుంచి బయటకురావద్దని, లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. తీరం దాటినప్పటికీ తీవ్ర వాయుగుండంగానే కొనసాగుతున్నట్టు వాతావరణ శాఖ గుర్తించింది. దీని ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. భారీ >>2

## ప్రాణనష్టం జరగకూడదు

### వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు అప్రమత్తంగా ఉండాలి

### వర్ష ప్రభావిత ప్రాంతాల జిల్లా కలెక్టర్లకు సిఎం ఆదేశం

### సహాయ, పునరావాస చర్యలపై చంద్రబాబు సమీక్ష

**అమరావతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశిం చారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితి, సహాయక చర్య లపై ఆయన పలుజిల్లాల కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహిం చారు. వాతావరణం అనుకూలించి, వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేవరకు యంత్రాంగం అంతా అత్యంత >>2



గురువారం సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్-2026కు సన్నాహక కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

### ఎంఎస్‌ఎంఇలకు ప్రాధాన్యతనిచ్చేలా

## 5 రీజినల్ కాన్ఫరెన్సులు

### పారిశ్రామికవేత్తల్లో స్ఫూర్తి.. ఆంధ్రప్రదేశ్‌కు ఖ్యాతి తెచ్చేలా విశాఖ పెట్టుబడుల సదస్సు

### పార్టనర్షిప్ సమ్మిట్2026 సన్నాహకాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

### 30 నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఇ పార్కులకు శంకుస్థాపన

**అమరావతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** పార్టనర్షిప్ సమ్మిట్2026కు సన్నాహకంగా రాష్ట్రంలో ఐదు ప్రాంతాల్లో 5 రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. విశాఖ పట్నం, కాకినాడ, గుంటూరు, అనంతపురం, తిరుపతిలో రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని, ప్రాజెక్టులకు ఎంఒయులు జరగాలని సిఎం దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాంతాల ప్రత్యేకతలు, పెట్టుబడి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని చర్చలు నిర్వహించాలన్నారు. విశాఖపట్నంలో నవంబరు 12, 13 తేదీల్లో నిర్వహించనున్న 31వ సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ 2026కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సన్నాహక కార్యక్రమాలపై గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. భాగస్వామ్య సదస్సు కేవలం ఎంఒయుల కోసం >>2

### సాయికృష్ణ అదృశ్యం కేసు

### హైకోర్టులో విచారణ.. సుప్రీంలో



## పిటిషన్ వేయడమేంటి?

### మృతుడి తల్లికి లేని ఆసక్తి మీకెందుకు?

### పిటిషన్‌దారుడిని ప్రశ్నించిన ధర్మాసనం

### తదుపరి విచారణ అక్టోబరు 26కు వాయిదా

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గాదె సాయికృష్ణ అదృశ్యంపై సిబిఐ దర్యాప్తు చేయాలనే పిటిషన్‌పై తదుపరి విచారణ అక్టోబరు 26కు సుప్రీంకోర్టు వాయిదా వేసింది. హైకోర్టు ఏం నిర్ణయిస్తుందో చూసి తదుపరి విచారణ జరుపుతా మని సుప్రీంకోర్టు పేర్కొంది. సాయికృష్ణ అదృ శ్యంపై సిబిఐ దర్యాప్తు కోరుతూ ఎంపీ గురుమూర్తి పిటిషన్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా పిటిషనర్ గురుమూర్తి న్యాయవాదికి ధర్మాసనం పలు ప్రశ్నలు అడిగింది. హైకోర్టులో విచారణ జరు గుతుండగా, సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడమేం టని న్యాయస్థానం ప్రశ్నించింది. సిబిఐ విచారణకు సంబంధించి హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది కదా, మరి కేసును బదిలీ చేయాలనడం సమంజసమా అని నిలదీసింది. హెబియస్ కార్పస్ విషయంలో మృతుడి తల్లికిలేని ఆసక్తి మీకెందుకని ప్రశ్నిం చింది. హైకోర్టులో ఏతీర్పు వస్తుందో చెప్ప లేముకదా అని ధర్మాసనం వ్యాఖ్యానిం >>2

## ఎమ్మెల్యేగా దానం 'అనర్హుడే'

### పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీం కోర్టు

**హైదరాబాద్,సెప్టెంబరు24,ప్రభాతవార్త:** దానం నాగేందర్‌కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగి లింది. పార్టీ ఫిరాయింపుల కేసులో ఇటీవల ఖైరతా బాద్ ఎమ్మెల్యేగా దానంపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేయగా.. ఆయన సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్ గురువారం విచారణకు రాగా.. సుప్రీం కోర్టులో ఆయనకు చుక్కెదురైంది. హైకోర్టు తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. వ్యక్తిగతంగా వేరే పార్టీలో చేరితే తప్పు కాదని.. పదవితో పాటే చేరితే పార్టీ ఫిరాయింపుల కిందకే వస్తుందని సుప్రీం స్పష్టం చేసింది.

అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ మళ్లీ ఎన్నికలకు వెళ్లండని దానంకు సూచించింది. అనం తరం పిటిషన్‌ను కొట్టేసింది.


రాజ్ కెసి రెడ్డి, వాసుదేవ రెడ్డిలకు షరతులతో బెయిల్ 2లో




పోలీసులపై తిరగబడ్డ ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్

## పోలీసులపై తిరగబడ్డ స్మగ్లర్

### ఎర్రచందనం స్మగ్లర్ జాకీర్‌పై పోలీసులు కాల్పులు

### కత్తి దాడిలో గాయపడ్డ పోలీస్ కానిస్టేబుల్

### కాల్పుల్లో స్మగ్లర్ కాలికి గాయం, ఆస్పత్రికి తరలింపు

### ఇద్దరు అరెస్టు, ఎర్రచందనం, కారు, ఐచర్ సీజ్

### కడప జిల్లా దువ్వూరు జగనన్న కాలనీలో ఘటన

**దువ్వూరు, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం సమీపంలో జగనన్న కలనివద్ద బుధవారం రాత్రి 11 గంటల సమయంలో మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ జాకీర్ పోలీసు లపై తిరగబడటంతో, పోలీసులపై కత్తితో తెగబడ టంతో వెంటనేపోలీసులు స్మగ్లర్ జాకీర్‌పై కాల్పులు జరిపారు. ఈసంఘటనలో ఒకపోలీస్‌కు గాయాలు కాగా జాకీర్‌కు ఎడమకాలికి గాయం అయింది. వివరాలు ఎలా ఉన్నాయి.. చాపాడు మండలం ఖాదర్ పల్లె గ్రామానికి చెందిన షేక్ సింపతి జాకీర్ అనే అతను వివిధ కేసుల్లో ముద్దాయిగా ఉన్నాడు. పలు కేసుల్లో పరారీగా ఉండటంతో పోలీసులు ఇతనిపై ప్రత్యేక నిఘా ఉంచారు. బుధవారం రాత్రి 11 గంటల సమయంలో చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్యకు అందిన సమాచారం మేరకు ఉన్నతాది కారుల ఆదేశాలతో చాపాడు, దువ్వూరు పోలీస్ సిబ్బంది సంయుక్తంగాదువ్వూరు జగనన్న కాలనీ సమీపంలో తనిఖీలు నిర్వహిం >>2

## సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి

### పి4తో పేదరిక నిర్మూలన..

### ఎపిలో విజయవంతంగా అమలు

### అగ్రికల్చర్ నుంచి మాన్యుఫ్యాక్చరింగ్ వరకు స్పీడ్

### ఎపి కల్చర్‌గా మార్పు

### ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఫైర్ సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్



గురువారం ఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఫైర్ సైడ్ చాట్‌లో మంత్రి లోకేష్. వివో మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ తదితరులు

**అమరావతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** స్థిరమైన ప్రభుత్వంతోనే పేదరిక నిర్మూలన జరుగుతుందని. స్పీడ్ ఈజ్ మనీ.. టైం ఈజ్ మనీ అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు అగ్రికల్చర్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్ వరకు స్పీడ్ ఎపి కల్చర్‌గా మారిందన్నారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎపిని మార్చాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. క్వాంటంతో పాటు హార్టికల్చర్, ఆక్వాకల్చర్ కూడా ముఖ్యమేననే దిశలో ప్రభుత్వ కార్యచరణ ఉందన్నారు. రాష్ట్రంలో అక్టోబరు 2న హార్టికల్చర్ మిషన్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. న్యూఢిల్లీలో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 'సర్ణాంధ్ర 2047- న్యూగ్రోత్ ల్యాబర్టీ అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వివో మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ వ్యవహరించారు. ఈ సందర్భంగా అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ "ప్రతి రాజకీయ పార్టీకి ఓ కల్చర్ ఉంటుంది. ప్రభుత్వా లకు కూడా ఉంటుంది. ఆ కల్చర్ నాయకత్వం నుంచి వస్తుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎపి కల్చర్. ఆ వేగాన్ని మేం ఇప్పుడు క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లాం. ప్రతిఒక్కరూ వేగాన్ని ఎలా అందుకోవాలని ఆలోచిస్తున్నారు. మంత్రివర్గ సమావేశంలో కూడా ఫైళ్లను ఎంత వేగంగా పరిష్క రిస్తున్నారనే అంశంపై చర్చ జరుగుతుంది. దీనిపై మంత్రులకు ర్యాంకులు కూడా ఇవ్వడం జరుగుతుంది. అదే విధానం బ్యూరోక్రసీ స్థాయిలో కూడా ఉంటుంది. పెట్టుబడులను ఆకర్షణలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఎపి ప్రత్యేకత. పొరుగు రాష్ట్రాల్లో దశాబ్దానికి పైగా నిలిచిపోయిన ప్రాజెక్టులను ఎపిలో 18 నెలల్లోపే ప్రారంభించగలిగాం. 13 నెలల్లోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తీసుకువచ్చాం. విధానాల విషయంలో కూడా ఇదే వేగం అవసరం. టెక్నాలజీ చాలా వేగంగా మారు తోంది. వేగవంతమైన పురోగతి జరుగుతోంది. సాధారణంగా విధానాలు టెక్నాలజీకంటేఒక అడుగు వెనుకే ఉంటాయి. విధానాలు కూడా తమను తాము మార్చుకునేందుకు మంత్రుల పాత్ర, బ్యూరోక్రాట్ల పాత్ర కీలకమవు >>2

## మీ కిడ్నీలు జర భద్రం..

### తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులు

### డయాలసిస్ కేంద్రాలపై పెరుగుతున్న ఒత్తిడి

### ఎపిలో 61, తెలంగాణలో 101 డయాలసిస్ కేంద్రాలు

### కిడ్నీ మార్పిడికి 5 నుంచి 10 లక్షల ఖర్చు

### రాకెట్‌తో కోట్లు ఆర్జిస్తున్న కొన్ని ఆస్పత్రులు

**(ప్రభాతవార్త / న్యూస్‌నెట్‌వర్క్)** రెండు తెలుగు రాష్ట్రాల్లో కిడ్నీ వ్యాధి చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ఇతర వ్యాధుల వలే దీనిని ప్రాథమిక స్థాయిలో గుర్తించే అవకాశాలు తక్కువగా ఉండటంతో కిడ్నీ ఫెయిల్యూర్ స్థాయికి చేరుకుంటున్న వ్యాధిగ్రస్తులు. మొదటి రెండు దశల్లో గుర్తించలేకపోతున్న రోగులు. అతి త్వరగా మందుల స్థాయి నుంచి డయాలసిస్ తప్పనిసరి పరిస్థితికి చేరుకుంటున్నారు. కొన్ని నెలలు డయాలసిస్ తరువాత కిడ్నీ మార్పిడి అత్యవసరం అవుతోంది. ఈ సమయంలో కిడ్నీ దాతలు లభించడం లేదు. అనేక సందర్భాలో కిడ్నీ దాతలు లభించక రోగులు ప్రాణాలు వదులుతున్నారు. కిడ్నీ మార్పిడికి అనేక ఆంక్షలు ఉండటంతో దాతలు ముందుకు రావడం లేదు. కేవలం రక్త సంబంధీకులు, జీవితభాగస్వామి మాత్రమే కిడ్నీ దానంఇచ్చే విధంగా నిబంధ నలు అమలులో ఉన్నాయి. దీనితో కొన్ని ప్రైవేటు ఆసుపత్రులు కిడ్నీ రాకెట్‌కు తెరలేపుతున్నాయి. ప్రభుత్వ నిబంధ నలను అతిక్రమించి కిడ్నీలను నిరుపేదలు, డబ్బు >>2



### కుప్పం విమానాశ్రయానికి లైన్ క్లియర్



## రక్షణ శాఖ ఎన్ఒసి

### భూసేకరణపై ప్రభుత్వం ఫోకస్

### 1,848 ఎకరాల సేకరణకు నిర్ణయం

### ఇప్పటికే 800 ఎకరాలకు పరిహారం చెల్లింపు

### మిగితా భూమికి రూ.163 కోట్లు అవసరం

### ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ప్రతిపాదన

**కుప్పం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వ రక్షణశాఖ నుంచి ఎన్ఒసి మంజూరైంది. ఇదివరకే విమానా శ్రయం విషయంగా సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లను కోర్టు కొట్టి >>2



విశాఖలో రోడ్డుపై కుప్పకూలిన భారీ వృక్షం

# కుండపోత

>> వర్షాలతో పాటు ప్రభావిత ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించింది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని.. సముద్రం అల్లకల్లోలంగా ఉందని తెలిపింది. ఈనెల 27 వరకు సముద్రంలో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు చేసింది.
కాగా.. తుఫాన్ తీరం దాటినప్పటికీ.. చాలా ప్రాంతాల్లో ఈదురుగాలులతో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. ఈ తరుణంలో తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు ప్రకటించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో నేడు కూడా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. విశాఖ, అనకాపల్లి, అల్లూరి జిల్లాల కలెక్టర్లు సెలవులు ప్రకటించారు.

# పిటిషన్ వేయడమేంటి?

>> చింది. పిటిషనర్‌కు కొన్ని పరిమితులు ఉన్నాయని, వాటికి లోబడే ఉండాలని వ్యాఖ్యానించింది. మీవాదనలు, సమాచారం ఆధారంగా హైకోర్టు విచారణ అంశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పిటిషనర్ కోర్టుకు సమర్పించిన విషయాలు సరిగాలేవని ధర్మాసనం పేర్కొంది. సుప్రీం కోర్టుకు చెప్పినవిషయాల్లో కచ్చితత్వం లేదని వ్యాఖ్యానించింది. హైకోర్టు నిర్ణయం తర్వాతే తదుపరి విచారణ అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం స్పష్టం చేసింది.

# ప్రాణనష్టం జరగకూడదు

>> అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్న 11 జిల్లాల కలెక్టర్లతో సిఎం నిశితంగా సమీక్షించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పశ్చిమ గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, కృష్ణా జిల్లాలతో పాటు పోలవరం ప్రాంత అధికారులతో ఆయన మాట్లాడారు. ఆయా జిల్లాల్లో కురిసిన వర్షపాతం వివరాలు, యంత్రాంగం చేపట్టిన ముందస్తు రక్షణ చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా రిజర్వాయర్లు, నదుల్లోకి వచ్చే వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు కచ్చితంగా అంచనా వేయాలని సీఎం సూచించారు. వరద ఉధృతి పెరిగే అవకాశాలు ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. ఎక్కడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు ప్రణాళికలతో వ్యవహరించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. వర్షాలతో పాటు బలమైన ఈదురు గాలులు వీస్తుండటం, సముద్రం అల్లకల్లోలంగా ఉన్న నేపథ్యంలో మత్స్యకారుల భద్రతపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల జాడ కనుక్కొని, వారిని అత్యవసరంగా, సురక్షితంగా తీరానికి వెనక్కి రప్పించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ రంగానికి జరిగిన నష్టంపై సిఎం చంద్రబాబు ఆరా తీశారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో కొంతమేర వరి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమిక సమాచారం రావడంతో అధికారులను అప్రమత్తం చేశారు. ఆ జిల్లాలో పంట నష్టం ఎంతమేర జరిగిందో కచ్చితమైన అంచనాలు రూపొందించాలని, రైతులకు అండగా నిలవాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ముఖ్యమంత్రి తేల్చిచెప్పారు. వరద ముంపునకు గురైన ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షితమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, అవసరమైనమందులు తక్షణమే అందించాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, ఒకవేళ చెట్లు పడిపోయి విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు.

# రాజ్ కెసి రెడ్డి, వాసుదేవ రెడ్డిలకు షరతులతో బెయిల్

**విజయవాడ, సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, వాసుదేవ రెడ్డిలకు ఇడి ప్రత్యేక కోర్టు ఉపశమనం కలిగించింది. షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది. నిందితులు ఇద్దరూ లక్ష రూపాయలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి ఎక్కడికీ వెళ్లకూడదని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో ఉన్న సాక్షులను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభావితం చేయడానికి లేదా ఆధారాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించవద్దని హెచ్చరించింది. ఈడీ అధికారులు పిలిచినప్పుడల్లా విచారణకు హాజరై, దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోర్టు ఆదేశించింది.

# బ్యాంకు ఉద్యోగుల సమ్మె రోజు రోజుకు ఉధృతం

## ఎడిసిసి బ్యాంకు ఎదుట బ్యాంకు ఉద్యోగుల నిరసన

**అనంతపురం, సెప్టెంబరు 24, ప్రభాతవార్త బ్యూరో:** ఐదు రోజుల పని దినాలు కల్పించి పని భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు సంయుక్తంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలు రోజురోజుకు ఉధృతం అవుతున్నాయి. అన్ని బ్యాంకుల ఉద్యోగులు, అన్ని సంఘాలు ఒక తాటిపైకి వచ్చి యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పేరుతో ఆందోళన కార్యక్రమాలను దశలవారిగా నిర్వహిస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్, అనంతపురం జిల్లా తరఫున బ్యాంకు ఉద్యోగులు గురువారం సాయంత్రం భారీ నిరసన ప్రదర్శన (డెమోన్‌స్ట్రేషన్) చేపట్టారు. అనంతపురం డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం ఎదుట ఏడు సంయుక్తబ్యాంకు యూనియన్ల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ కలిసి కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు డిమాండ్లతో బ్యాంకు ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ప్రధానంగాబ్యాంకు ఉద్యోగులకు వెంటనే ఐదు రోజుల పనిదినాల విధానాన్ని అమలు చేయాలి అని,12వ ద్విపాక్షిక ఒప్పందంలో భాగంగా ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే నిలబెట్టుకోవాలి అని, పర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) విషయంలో ఉద్యోగుల మధ్య వ్యత్యాసాలు చూపకుండా, బ్యాంకు ఉద్యోగులందరికీ సమానంగా ఒకే రకమైన పిఎల్ఐని అందించాలిఅని బ్యాంకు ఉద్యోగ సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.ఈ నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించిన వారిలో యునైటెడ్ ఫోరం బ్యాంకర్స్ యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరితో పాటు ఎన్. బి.ఇ.ఎ వి/ఎన్.సిఎ తరఫున కామ్రేడ్ ఖాదర్ బాషా, కామ్రేడ్ రఘురామ్ యాదవ్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ తరఫున కామ్రేడ్ నరేంద్ర రెడ్డి తదితర నాయకులు పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పట్టణంలోని వివిధ బ్యాంకుల ప్రతినిధులు, ఉద్యోగులు చంద్రశేఖర్, శివప్రసాద్, రమేష్, సునీత, సంగీత తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సుస్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి

>> తుంది. పౌరులకు వేగంగా సేవలందించేందుకు 'మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్' తీసుకువచ్చాం. దాదాపు వెయ్యి పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. టెక్నాలజీని విస్తృతంగా ఎలా ఉపయోగిస్తున్నామో చెప్పడానికి ఇదో ఒక గొప్ప ఉదాహరణ. అందువల్ల స్పీడ్ ఇప్పుడు ఏపి ప్రభుత్వ సంస్కృతిగా మారింది. ఇది వ్యవసాయం నుంచి తయారీ రంగం వరకు, పాలన నుంచి ఐటీ వరకు అన్ని రంగాల్లో మార్పును తీసుకొస్తోంది. సిఎం చంద్రబాబు నేతృత్వంలో మేం తీసుకొచ్చిన ప్రధాన సాంస్కృతిక మార్పు ఇదే" అని వివరించారు. "రాష్ట్రంలో 23 ప్రత్యేక క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నాం. అవి స్పేస్, డ్రోన్స్, సిమెంట్, స్టీల్, మెడికల్ డివైసెస్, ఫార్మా, ఏఐ, డేటా నుంచి హార్టికల్చర్, ఆక్వా రంగాల వరకు విస్తరించాయి. వర్టికల్, హారిజాంటల్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. ఒక పూర్తిస్థాయి నౌకను తయారు చేయడానికి సుమారు 360 కంపెనీల అవసరం ఉంటుంది. ఫైర్‌ఫైటింగ్ పరికరాలు, నావిగేషన్ పరికరాలు, లైటింగ్, మెటీరియల్ సైన్సెస్ వంటి అనేక రంగాలకు చెందిన కంపెనీలు కలిసి ఒక షిప్‌బిల్డింగ్ క్లస్టర్‌ను తయారు చేస్తాయి. ఇలాంటి 23 క్లస్టర్లను మేం అభివృద్ధి చేస్తున్నాం. వీటిని వర్టికల్స్ అంటారు. ఇక హారిజాంటల్ విధానంలో మానవ వనరుల అభివృద్ధి విభాగం వస్తుంది. ఆయా క్లస్టర్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంచాల్సిన అవసరం ఉంది. సర్టిఫికేషన్, టెస్టింగ్, వాలిడేషన్ వ్యవస్థలను అభివృద్ధి చేయాలి. స్కైరూట్ ఇందుకు ఉదాహరణ. యేదాది క్రితమే మేం స్కైరూట్‌పై నమ్మకం ఉంచాం. వారికి 300 ఎకరాల భూమిని ఎకరాకు రూ.5 లక్షల చొప్పున ఇచ్చాం. వారు తమ ఉత్పత్తులను తయారు చేసుకోవడానికి, మన లాంచ్‌ప్యాడ్‌కు సమీపంలో తమ కార్యకలాపాలను ఏర్పాటు చేసుకోవడానికి ఈ భూమిని ఉపయోగిస్తున్నారు. అదేవిధంగా స్పేస్ సిటీని నిర్మిస్తున్నాం. అదే విధంగా సాగర్ డిఫెన్స్ అనే మరో సంస్థతో కూడా ఇదే విధానాన్ని అనుసరించాం. వారు సముద్ర సంబంధిత డ్రోన్లను తయారు చేస్తున్నారు. వారు మా వద్దకు వచ్చినప్పుడు వారి విలువ సుమారు రూ.3వేల కోట్లు ఉండేది. ఇప్పుడు అది రూ.23 వేల కోట్లకు చేరింది. ఈ మార్పు కేవలం 18 నుంచి 24 నెలల్లోనే జరిగింది. క్లస్టర్ ఆధారిత విధానం గొప్ప ఫలితాలను ఇస్తోంది" అని మంత్రి లోకేష్ వివరించారు.

**స్పీడ్ ఈజ్ మనీ.. టైం ఈజ్ మనీ:**
"ఎవరూ ఇంకా పెద్దగా దృష్టి పెట్టని, ప్రారంభ దశలో ఉన్న కంపెనీలను గుర్తించి ముందుగానే వాటిపై పెట్టుబడి రూపంలో నమ్మకం ఉంచగలుగుతున్నాం. కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కంపెనీలను కూడా ముందుగానే సంప్రదిస్తున్నాం. రాష్ట్రంలో వారికి మద్దతు ఇస్తున్నాం. అవసరమైన ప్రక్రియలు సక్రమంగా పూర్తైన తర్వాత ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. ఆ తర్వాత వారు తమ సత్తాను చూపిస్తున్నారు. అదే విధానాన్ని ఆర్సెలర్ మిట్టల్ విషయంలో కూడా అనుసరించాం. 3వేల ఎకరాల భూమిని ఇచ్చాం. వారు తమ పనులను ప్రారంభించారు. 17 మిలియన్ మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరుగుతోంది. అసాధ్యాన్ని మేం సుసాధ్యం చేశాం. ఆదిత్య మిట్టల్‌తో జూమ్ కాల్ నుంచి ప్రాజెక్టు గ్రౌండింగ్ వరకు పట్టిన కాలం 17 నుంచి 18 నెలలు మాత్రమే. పర్యావరణ అనుమతులు సహా అన్ని ప్రక్రియలను పూర్తి చేశాం. ఫలితాలపై దృష్టిపెట్టి పనిచేస్తున్నాం. ఇదే మమ్మల్ని ఇతరుల కంటే ప్రత్యేకంగా నిలబెడుతోంది. ఎందుకంటే స్పీడ్ ఈజ్ మనీ, టైం ఈజ్ మనీ" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.
"ప్రాజెక్టుల గ్రౌండింగ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నా. సమస్యలు ఏవైనా ఉంటే కలిసి పరిష్కరిస్తాం. కాబట్టి స్పీడును ప్రభుత్వ కల్చర్‌గా మార్చడం, దానికి క్లస్టర్ ఆధారిత విధానాన్ని జోడించడం.. ఈ రెండూ కలిసి మనం ఈరోజు సాధిస్తున్న విజయాలకు కారణం అవుతున్నాయి. ప్రాజెక్టులను గ్రౌండ్ చేయడం మా ఏకైక ప్రధాన ప్రాధాన్యత. మేం కేవలం ఎంఒయులపై ఆధారపడబోం. నాకు ఎంఒయులపై సంతకం చేయడం అంతగా ఇష్టం లేదు. పార్టనర్‌షిప్ సమ్మిట్‌లో కొన్ని ఎంఒయులు చేసుకున్నాం. అందరికీ పిపిపి మోడల్ తెలుసు. ఎపిలో పి4 మోడల్ అమలుచేస్తున్నాం. ప్రజలను నాలుగో భాగస్వామిగా చేర్చాం. అభివృద్ధి ప్రయాణంలో పేదలు, వెనుకబడిన వర్గాలను విస్మరించకూడదు. మేం మరింత సమగ్ర అభివృద్ధి కోరుకుంటున్నాం. కేవలం నగదు ఇవ్వడం పరిష్కారం కాదని మేం విశ్వసిస్తున్నాం. ఆలోచనలు, అనుభవం, అవకాశాల పరిచయం కూడా అంతే ముఖ్యమైనవి. ఇక్కడ పరిశ్రమలు కీలక పాత్ర పోషించాలి. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలకు కొత్త అవకాశాలను పరిచయం చేయాలి. ఎపిలోని నియోజకవర్గాల్లో దీనివల్ల అద్భుతమైన మార్పులను చూస్తున్నాం.
ముఖ్యమంత్రి ఇటీవల తన నియోజకవర్గానికి వెళ్లి తిరిగి వస్తూ ఒక విషయం మాతో పంచుకున్నారు. యేడాది క్రితం వరకు ఇటుకల బట్టీలో పనిచేసిన ఒక మహిళ ఇప్పుడు అదే వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఆమె ప్రస్తుతం 20 మందికి ఉపాధి కల్పిస్తోంది. ఆమెకు పెట్టుబడిగా అవసరమైనది కేవలం రూ.60వేలు మాత్రమే. కానీ అంతకంటే ముఖ్యంగా ఆమెకు బుక్‌కీపింగ్ ఎలా చేయాలి? కొత్త మార్కెట్లను ఎలా అన్వేషించాలి? ఉత్పత్తిని ఎలా అమ్మాలి? మార్కెటింగ్ ఎలా చేయాలి? అనే విషయాల్లో మార్గదర్శకత్వం అవసరమైంది. అక్కడే నిజమైన విలువ ఉంటుంది. ఎందుకంటే ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేకమైన అనుభవాలు ఉన్నాయి. మనమందరం మన అనుభవాల ఫలితమే. బిజినెస్ స్కూల్‌లో నేర్చుకునే దానికంటే, జీవిత ప్రయాణంలో మనం చాలా ఎక్కువ నేర్చుకుంటాం. ఆ అనుభవాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి. కంపెనీలు పాఠశాలలను దత్తత తీసుకోవడం కూడా మనం చూస్తున్నాం. ఇదే మేం అమలుచేస్తున్న పి4 మోడల్" అని మంత్రి లోకేష్ వివరించారు.

**రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంటేనే..:**
"రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ కూడా ఉండాలి. రాష్ట్రాలు పోటీ పడితే, భారతదేశం గెలుస్తుంది. దీనిని పూర్తిగా విశ్వసిస్తా. ఈ కార్యక్రమం తర్వాత గుజరాత్‌కు వెళ్తున్నా. అక్కడ కూడా ఆంధ్రప్రదేశ్‌కు కొన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తా. అదే విధంగా గుజరాత్ వాళ్లు కూడా ఆక్వా రంగంలో పెట్టుబడులను ఆకర్షించడానికి ఆంధ్రప్రదేశ్‌కు రావచ్చు. ఇదే విధంగా మనం పనిచేయాలి. ఒక రాష్ట్రం ఏదైనా కొత్తగా చేసి మంచి ఫలితాలు సాధిస్తే, ఇతర రాష్ట్రాలు త్వరగా నేర్చుకుంటాయి" మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.2047 నాటికి సాధారణ ఎపి పౌరుడి జీవితం ఎలా ఉంటుందనే ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ.. 'ఒక తరంలోనే మనం పేదరికాన్ని నిర్మూలించగలమని నా నమ్మకం. ఒక తరం అంటే దాదాపు ఒక దశాబ్దం. ఒక దశాబ్దం పాటు స్థిరమైన, నిరంతరాయమైన ప్రభుత్వం ఉంటే పేదరికాన్ని నిర్మూలించగలం. ఎపిలో మా ఏకైక ప్రధాన లక్ష్యం ఉద్యోగాల కల్పన. అదే మా సింగిల్ అజెండా' అని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ కార్పోరేట్ అఫైర్స్ గ్రూప్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి, వివో మొబైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ అర్జిత్ సేన్, సెల్ కాన్ గ్రూప్ ఫౌండర్, డైరెక్టర్ ఆర్.మురళీకృష్ణ, డిజిఎ గ్రూప్ పార్టనర్ అండ్ హెడ్ ఆఫ్ ఇండియా ఆఫీస్ సునీతా పట్నాయక్ పాల్గొన్నారు.

# పోలీసులపై తిరగబడ్డ స్మగ్లర్

>> చారు. ఈ తనిఖీల్లో ఐచర్ వాహనం, కారుతో ఉన్న కొంతమంది వ్యక్తులు పోలీసులను చూసి కర్రలు, రాళ్లతో దాడి చేసి పారిపోవడానికి ప్రయత్నించారు. వారిలో జాకీర్ ఉన్నట్లు గుర్తించారు. అతను కత్తితో కానిస్టేబుల్ చెన్నయ్యపై దాడి చేసి ఎడమ చేతికి గాయపరిచాడు. అనంతరం పోలీసులపై మళ్లీ కత్తితో దాడికి ప్రయత్నించడంతో పలుమార్లు పోలీసులు హెచ్చరించినప్పటికీ వినకపోవడంతో ఆత్మరక్షణ నిమిత్తం రెండు రౌండ్లు గాల్లోకి కాల్పులు జరిపారు. అయినప్పటికీ దాడికి ప్రయత్నించడంతో ఒక రౌండ్ కాల్పులు జరపగా జాకీర్ ఎడమ కాలికి బుల్లెట్‌తో గాయమైంది. జాకీర్, గాయపడిన కానిస్టేబుల్ చెన్నయ్యను చికిత్స నిమిత్తం మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జాకీర్ మోస్ట్ వాంటెడ్ ఎర్రచందనం స్మగ్లర్ అని, ఇతనిపై సుమారు 82 ఎర్రచందనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ముద్దాయి పై నాలుగు సార్లు పిడి యాక్ట్ ప్రయోగించారని, తిరిగి విడుదల అయ్యాడు. అయినా ఎర్రచందనం అక్రమ రవాణాను మానుకోకపోవడంతో అతనిపై పూర్తిగా నిఘా ఉంచారు. ఈ కేసులో చాపాడుకు చెందిన మంగపట్నం సుధాకర్‌ను ఆగస్టు చేసి విచారించగా జకీర్‌తో కలిసి ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఐచర్ వాహనంలో ఉన్న 7 ఎర్రచందనం దుంగలు, వీటి బరువు 161 కిలోలు ఉంటుందన్నారు. వీటి విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందన్నారు. వీరి వద్ద నుంచి షిఫ్ట్ కారు, ఐచర్ వాహనం, ఒక కత్తి, రెండు కర్రలు, 5 రాళ్లను స్వాధీనం చేసుకున్నారు. సుధాకర్‌ను బుధవారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. ఈ కేసులో జాకీర్, సుధాకర్‌లను అరెస్టు చేయగా మిగతా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. మహబూబ్ పీరు అలాగే చార్లీ, జాలప్ప, షేక్ రూన్ వీరు నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్, సిఐ శివశంకర్, ఎస్ఐ ధనుంజయుడు పరిశీలించారు. మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు గాయపడిన కానిస్టేబుల్ చెన్నయ్యను జిల్లా ఎస్పీ విశ్వనాథ్ పరామర్శించే అతని ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లతో చర్చించారు

# రక్షణ శాఖ ఎన్‌ఒసి

>> వేసిన విషయం విదితమే. కుప్పంలో విమానాశ్రయం ఏర్పాటుకు సిఎం చంద్రబాబు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన భూసేకరణతో పాటుగా మిగిలిన అంశాలపై ఫోకస్ పెట్టారు. తాజాగా ఎన్ఒసి రావడంతో భూసేకరణకు సంబంధించి మిగిలిన ప్రక్రియను పూర్తిచేసి విమానాశ్రయంకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం విమానాశ్రయానికి మొత్తం 1,848 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. ఈ భూమిలో ఇప్పటికే 800 ఎకరాలకు పరిహారం కూడా చెల్లించారు. మిగతా భూమికి సంబం ధించి రూ.163 కోట్లు అవసరమని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ నిధులు విడుదలకాగానే భూమికి సంబంధించిన ప్రక్రియ మొత్తం పూర్తి చేయనున్నారు. మొత్తం 1,848 ఎకరాల్లో 900 ఎకరాలను కమర్షియల్ కార్యకలాపాల కోసం కేటాయించొచ్చని భావిస్తున్నారు. కొంత పారిశ్రామిక అవసరాలు కూడా కేటాయించనున్నారు. ఆ భూమి పోగా మిగిలిన భూమిలో ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించనున్నారు. అంతేకాదు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని కుప్పం ఎయిర్‌పోర్ట్ ప్రతిపాదించిన ప్రాంతానికి చేరుకోవడానికి రెండు అప్రోచ్ రోడ్లు నిర్మించాలని ఇటీవల నిర్ణయం తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

25-09-2026, శుక్రవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం, ఉత్తర కార్తె,
తి. చతుర్దశి రా.11.03, న.శతభిష ఉ.11.19
వ.సా.5.46 – రా.7.22
దు.ఉ.8.21 – ఉ.9.09
2) మ.12.23 – మ.1.11
రాహు ఉ.10.30-12.00 శుభ స. లేదు

## వార్తాఫలం

**మేషం :** ఆరంభశూరత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు.

**వృషభం :** ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యే శ్రద్ధను కనబరుస్తారు. అన్యభాషలు నేర్చుకోవాలనే ఆలోచనలు మెదులుతాయి.

**మిథునం :** నిష్కారణమై అసూయా,ద్వేషాలకు కారణం అంతుపట్టదు. తగిన చర్యలను చేపడతారు. మంచి అవకాశాలు లభిస్తాయి.

**కర్కాటకం :** మాట తీరులో కొద్దిపాటి మార్పులను చేయడం వలన అధికంగా లాభపడతారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

**సింహం :** సమాజంలోని ఉన్నత స్థాయి వర్గం వారు కూడా మీ సలహాలను స్వీకరిస్తారు. మంచి అవకాశాలు లభిస్తాయి.

**కన్య :** పంతానికి పోయి కొంతమంది వ్యక్తులతో కలవడం ఇష్టంలేక ప్రయోజనాలను వదులుకుంటారు.

**తుల :** ఉన్నత స్థానంలో ఉన్నవారు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన అవకాశాలు కలిసివస్తాయి.

**వృశ్చికం:** విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. నూతనోత్సాహాన్ని కలిగి ఉంటారు.

**ధనుస్సు :** సంఘంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయి. బంధువర్గంతో ఏర్పడిన వివాదాలు సమసిపోతాయి.

**మకరం :** మొదట కొంత నింపాదిగా పనులు సాగినప్పటికీ తుది ఫలితాలు మెరుగ్గా ఉంటాయి.

**కుంభం :** నిష్ణాతుల నుండి తీసుకునే సూచనల వలన లాభపడతారు. పనిభారం అధికంగా ఉంటుంది.

**మీనం :** వ్యక్తిగత విషయాలకన్నా, వృత్తి, ఉద్యోగాలకు ప్రాముఖ్యత నిస్తారు. గోప్యంగా వ్యవహరిస్తారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



గురువారం కురిసిన కుండపోత వర్షాలకు కొయ్యలగూడెం వద్ద ఉప్పొంగి పొర్లుతున్న వాగు

# 5 రీజినల్ కాన్ఫరెన్సులు

>> కాకుండా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినింపేలా, ఎపి బ్రాండింగ్ మరింత పెరిగేలా నిర్వహించాలన్నారు. అలాగే పెట్టుబడులతో పాటు మిగిలిన అంశాలపైనా సదస్సులో చర్చ జరగాలన్నారు.

**ఎంట్రప్రెన్యూర్లను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు:**
ప్రతి రీజినల్ కాన్ఫరెన్స్‌లో ఎంఎస్ఎంఇ షోకేస్ పేరుతో ప్రోత్సాహం అందించాలని సిఎం సూచించారు. అలాగే, స్టార్టప్‌లకు పెట్టుబడులు పెట్టేవారి కోసం వినూత్నంగా షార్క్ ట్యాంక్ అనే విధానాన్ని ప్రవేశ పెట్టాలని సిఎం స్పష్టం చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లను రీజినల్ కాన్ఫరెన్సులకు అనుసంధానం చేయాలన్నారు. భాగస్వామ్య సదస్సుకు ముందుగానే మరో 30 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులకు శంకుస్థాపన జరిగేలా కార్యాచరణ చేపట్టాలని చెప్పారు. పాఠశాల విద్యార్థులు స్టార్టప్ ఆలోచనలు చేసేలా రీజినల్ సమ్మిట్ ఉండాలని, 7వ తరగతి నుంచే విద్యార్థులకు ప్రేరణ ఇచ్చేలా ఎంట్రప్రెన్యూర్షిప్‌కు సంబంధించి పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలన్నారు. 'ఇన్వెస్ట్ కడప' తరహా కార్యక్రమాలను అన్ని జిల్లాల్లోనూ నిర్వహిస్తే మరింతగా పెట్టుబడులను ఆకర్షించవచ్చన్నారు.

**వేగంగా పెట్టుబడుల గ్రౌండింగ్:**
సమ్మిట్‌కు ముందు రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా కార్యరూపంలోకి తీసుకురావడం, గతంలో కుదిరిన ఎంవోయూలను కన్వర్ట్ చేయడం, ఎస్ఐపిబి ఆమోదించిన ప్రాజెక్టులను గ్రౌండ్ చేయడం, రీజినల్ కాన్ఫరెన్సుల ద్వారా కొత్త పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై సమీక్షలో ప్రధానంగా చర్చించారు. అలాగే, ప్రస్తుత పెట్టుబడుల స్థితిగతులను ముఖ్యమంత్రి పరిశీలించారు. అక్టోబర్ చివరి నాటికి పెట్టుబడి ప్రతిపాదనల్లో 80 శాతం కన్వర్ట్ చేయాలని, కన్వర్ట్ అయిన ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేసే లక్ష్యంతో శాఖలు పనిచేయాలని సిఎం నిర్దేశించారు. అక్టోబరు 7 నుంచి అక్టోబరు 26 వరకు రీజినల్ కాన్ఫరెన్సులు నిర్వహించనున్నారు. ముందుగా విశాఖ పట్నంలో అక్టోబరు 7న ఏఐ, డేటా సెంటర్లు, ఐటీ – ఫిన్ టెక్, సెమికండక్టర్స్, జీసీసీ, ఫార్మా, మెడ్ టెక్ ఫోకస్‌గా కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. అక్టోబరు 12న కాకినాడలో మారిటైమ్, షిప్ బిల్డింగ్, కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్, అమోనియా, ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రయార్టీ ఇవ్వనున్నారు. ఇక అక్టోబరు 16న గుంటూరులో గవర్నెన్స్, క్యాపిటల్ సిటీ డెవలప్మెంట్, అర్బన్ ఇన్ఫ్రా, క్వాంటం వ్యాలీ, ఎమర్జింగ్ టెక్నాలజీస్‌పైన, అక్టోబరు 23న అనంతపురంలో ఏరో స్పేస్, డెఫెన్స్, ఆటోమోటివ్, నేచురల్ ఫార్మింగ్, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, రిన్యువబుల్ ఎనర్జీ, అక్టోబరు 26న తిరుపతిలో టూరిజం, హాస్పటాలిటీ, ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్, సెమి కండక్టర్, అడ్వాన్స్డ్ మెటీరియల్స్, ఆటోమోటివ్, స్పేస్, ఫుట్ వేర్ రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రీజినల్ కాన్ఫరెన్సులు జరగున్నాయి.

**FINKURVE FINANCIAL SERVICES LIMITED**
CIN: L65990MH1984PLC032403 ● GSTN: 27AAACS7403E1ZN
Reg. Address: Finkurve Financial Services Limited (FFSL/The Company), Unit No. 1 Trade Garden, First Floor, Building No. A, Kamla Mill Compound, Lower Parel, Mumbai - 400013.
Contact Person : Ramprakash Gupta ● Mob. 8691962385 ● E-mail: Ramprakash.gupta@augmont.com

సంబంధిత వ్యక్తులందరికీ తెలియజేయడమేమిటంటే, ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క క్రింద పేర్కొన్న శాఖల వద్ద తాకట్టు పెట్టబడిన బంగారు ఆభరణాలు, గడువు ముగిసినప్పటికీ మరియు పదేపదే నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు విడిపించుకోబడలేదు. కావున, ఈ ఆభరణాలు 28/09/2026 న వేలం వేయబడతాయి. గోప్యత మరియు డేటా రక్షణ నిబంధనలకు లోబడి, సంబంధిత శాఖల వద్ద లేదా అనుబంధ పత్రంలో శాఖల వారీగా రుణ వివరాలు మరియు వినియోగదారుల వివరాలు అందుబాటులో ఉన్నాయి.

**బంగారు వేలం ప్రజా ప్రకటన**

**West Godavari - Auction Center Address**: Augmont Gold tech pvt ltd, 3-3-12, 1st floor, Opp: Seshamahal, Tadepalligudem -534101 Tadepalligudem, Andhra Pradesh. **Branch Name: BHIMADOLU ARVOG BRANCH :** Loan A/c No. : **BHIM-54724, BHIM-48501.** ● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**West Godavari - Auction Center Address**: 22-10-18/3, 1st Floor,thatavarthy Vari Street, Opp. IDBI Bank Bhimavaram - 534201. **Branch Name: BHIMAVARAM ARVOG BRANCH**: Loan A/c No.: **BHIM-58406, BHIM-70015, BHIM-97862, BHIM-76645, BHIM-08538, BHIM-81340, BHIM-53910, BHIM-73937, BHIM-67334, BHIM-23837.** ● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**West Godavari - Auction Center Address**: Door No. 9-36, Sathipandu complex, Eluru road, Jangareddygudem, Andhrapradesh- 534447. **Branch Name: ELURU ROAD JANGAREDDYGUDEM ARVOG F**: Loan A/c No. : **ELUR-40605, ELUR-73364, ELUR-25066, ELUR-61054, ELUR-87025, ELUR-82323, ELUR-74367, ELUR-08835, ELUR-19464, ELUR-37120, ELUR-02453, ELUR-10890, ELUR-38247, ELUR-35237, ELUR-18610, ELUR-29064, ELUR-40943, ELUR-66917, ELUR-26514, ELUR-49312.**
● Contact Person : **Kodari Satheesh, Mobile : 7382484533.**

**East Godavari - Auction Center Address:** Kapileswarapuram Road, Ground Floor, 19-1-13, Ravulapalem Road, Mandapeta, Konaseema, Vishakapatnam, Andhra Pradesh - 533308. **Branch Name: MANDATPETA ARVOG F :** Loan A/c No. : **MAND-36019, MAND-57763, MAND-29920, MAND-51352, MAND-55735, MAND-27790, MAND-78390, MAND-27745, MAND-59923, MAND-00227, MAND-24491, MAND-65307, MAND-54897, MAND-29122, MAND-83022, MAND-50649, MAND-43858, MAND-31020, MAND-37155, MAND-83129,**
● Contact Person : **Jogesh, Mobile : 7416735560.**

**Visakhapatnam - Auction Center Address:** Nad Branch #8-23/1, Main road, Gopalapatnam, Beside Behara Hospital, Vishakhapatnam - 530026. **Branch Name: NAD ARVOG BRANCH :** Loan A/c No. : **NADA-47346, NADA-86982, NADA-11112, NADA-17664, NADA-39883, NADA-97504, NADA-85367, NADA-69261, NADA-57050,**
● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**Srikakulam - Auction Center Address:** Door No. 24-29 Opp. Masid, Above JIO office, Nnarasannapeta Village Post - Mandalam, Dist Srikakulam - 532421 AP. **Branch Name: NARASANNAPETA VIZAG ARVOG BRANCH:** Loan A/c No. : **NARA-15381, NARA-77226, NARA-37759, NARA-95750, NARA-32854, NARA-87493, NARA-17843, NARA-51952, NARA-40076, NARA-40048, NARA-76611, NARA-49465, NARA-41679, NARA-50644.**
● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**East Godavari - Auction Center Address :** #45-22-11/1 ,1st floor, Tadithota circle, Bradipeta, bypass road, Rajamahendravaram, East Godavari District, Rajahmundry, Andhra Pradesh - 533103. **Branch Name: RAJAMAHENDRAVARAM ARVOG BRANCH :** Loan A/c No. **RAJA-22614, RAJA-54436, RAJA-22033, RAJA-58826.** ● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**East Godavari - Auction Center Address:** #27-1-12 First Floor, Draksharama Road, Ramachandrapuram, Dr. B R. Ambedkar Konaseema District - 533255. **Branch Name: RAMACHANDRAPURAM ARVOG F :** Loan A/c No. : **RAMA-45133, RAMA-30641, RAMA-91969.** ● Contact Person : **Golugiri Srinivas Reddy, Mob. :9704191234**

**Srikakulam - Auction Center Address:** Augmont Gold For All, D. No. 4-4-6, Beside Vijaya Ganpati Temple, Near Incometax Office, Palakonda Road, Srikakulam - 532001. **Branch Name: SRIKAKULAM VIZAG AROVG BRANCH:** Loan A/c No. : **SRIK-70061, SRIK-05978, SRIK-51463, SRIK-66616, SRIK-12360, SRIK-03903, SRIK-19272, SRIK-23961, SRIK-94271, SRIK-71465, SRIK-87724, SRIK-85135, SRIK-20478, SRIK-27254, SRIK-23492, SRIK-91362, SRIK-99715, SRIK-69876, SRIK-70611, SRIK-35334, SRIK-93061, SRIK-48937, SRIK-68926, SRIK-81591, SRIK-33686, SRIK-33166, SRIK-42734, SRIK-42726, SRIK-71614, SRIK-27381, SRIK-87277, SRIK-63594, SRIK-81859, SRIK-44730, SRIK-83025, SRIK-89290, SRIK-80720, SRIK-13303, SRIK-85418, SRIK-35249, SRIK-90456, SRIK-45642, SRIK-61993, SRIK-79361, SRIK-48847, SRIK-37403, SRIK-47571, SRIK-52631, SRIK-92787, SRIK-38289, SRIK-45454, SRIK-95444, SRIK-40620, SRIK-31092, SRIK-99003, SRIK-12248, SRIK-92956, SRIK-20019, SRIK-60896, SRIK-85842, SRIK-88597, SRIK-60593, SRIK-05861, SRIK-96851, SRIK-22845, SRIK-56054, SRIK-67771,** ● Contact : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**West Godavari - Auction Center Address:** Sri Lakshmi Ganapathi Complex, D. No. 3-3-12, St Floor, Seshamahal Road, Opp. Sesha Mahal Theater, Tadepalligudem,West Godavari, Andhra Pradesh - 534101. **Branch Name: TADEPALLIGUDEM ARVOG BRANCH :** Loan A/c No. : **TADE-18463, TADE-58371, TADE-35376, TADE-93398, TADE-32323, TADE-31425, TADE-27685, TADE-67525, TADE-59252, TADE-30341, TADE-49303, TADE-01757, TADE-91248, TADE-34504, TADE-63570, TADE-36330, TADE-98723, TADE-88986,**
● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**Vijayanagaram - Auction Center Address:** D. No. 8-12, Aboveb new Mobiles Upstaries, Lower Tank Bund Road, Opp. Mayuri Hotels Vizianagaram, Andhra Pradesh - 535003. **Branch Name: VIJAYANAGARAM ARVOG BRANCH:** Loan A/c No. : **VIJA-71089, VIJA-01186, VIJA-20378, VIJA-77167, VIJA-89926, VIJA-24849,**
● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

**Visakhapatnam - Auction Center Address:** Augmont Gold for All, Door No. 12-60-6, 1st floor, Above Manikanta Jeweller, BC Road, New Gajuwaka, Visakhapatam - 530026. **Branch Name: VIZAG ARVOG BRANCH :** Loan A/c No. : **VIZA-57115, VIZA-75153, VIZA-84686, VIZA-33711, VIZA-71140, VIZA-69349, VIZA-09834,**
● Contact Person : **Veera Bhadrarao, Mobile : 8106610946.**

వర్తించే నియంత్రణ మార్గదర్శకాలకు అనుగుణంగా, కంపెనీ యొక్క అధీకృత వేలం నిర్వాహకుడైన egold.auctiontiger.net ద్వారా వేలం కేంద్రంలో శాఖల వారీగా వేలం నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు నమోదు, భాగస్వామ్యం మరియు వివరణాత్మక నిబంధనల కోసం **egold.auctiontiger.net** ను సందర్శించవచ్చు. వేలం సమయం: 28/09/2026న ఉదయం 10:00 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు.
ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీకి ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా, అవే నిబంధనలపై వేలాన్ని తదుపరి తేదీలకు వాయిదా వేసే హక్కు ఉంది. ఒకవేళ ఏదైనా కారణం చేత వేలం విజయవంతం కాకపోతే, ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ కంపెనీ, అధీకృత వేలం నిర్వాహకుడైన **egold.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్ పద్ధతిలో తదుపరి వేలం నిర్వహించే హక్కును కలిగి ఉంటుంది.
**గమనిక:** రుణగ్రహీతలు వేలం తేదీన లేదా అంతకంటే ముందు, సంబంధిత శాఖ యొక్క పని వేళల్లో అన్ని బకాయిలను చెల్లించడం ద్వారా తాకట్టు పెట్టిన తమ బంగారు ఆభరణాలను విడిపించుకోవచ్చు/విడుదల చేసుకోవచ్చు, అలా చేయడంలో విఫలమైతే, ఆభరణాలు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం వేయబడతాయి. ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు ముందస్తు సమాచారం లేకుండా వేలం జాబితా నుండి ఏదైనా రుణ ఖాతాను తొలగించే అధికారం ఉంది మరియు ముందస్తు సమాచారం లేకుండా రద్దు చేసే హక్కు కూడా ఉంది.

ప్రదేశం: ముంబై ● తేదీ: **24/09/2026** ఫిన్‌కర్వ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తరపున

# ఎపిలో జిసిసి ఏర్పాటు చేయండి

**● సిస్కో ఇండియా ఎండి హరికృష్ణన్‌తో మంత్రి లోకేష్**



సిస్కో ఇండియా ఎండి హరికృష్ణన్ ప్రతినిధులతో మంత్రి లోకేష్

**అమరావతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గ్లోబల్ నెట్‌వర్కింగ్, సెక్యూరిటీ, కొలాబరేషన్ ఎఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పేరెన్నికగన్న సిస్కో సిస్టమ్స్ (యుఎస్‌ఏ) మేనేజింగ్ డైరెక్టర్ (ఇండియా సౌత్ ఈస్ట్ ఆసియా) హరీష్ కృష్ణన్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ డేటా సెంటర్ ఎకోసిస్టమ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో భారీ ఉత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలను (ఎకానమీస్ ఆఫ్ స్కేల్) సాధించడానికి, డేటా సెంటర్ వాల్యూ చైన్ మొత్తం వ్యవస్థను రాష్ట్రంలోకి ఆకర్షించాలని ప్రభుత్వం యోచిస్తోందని చెప్పారు. డేటాసెంటర్ల డిమాండ్‌కు అనుగుణంగా ఎపిలో యూనిఫైడ్ కంప్యూటింగ్ సిస్టమ్ (యుసిఎస్) సర్వర్లు, స్విచ్‌లు, రౌటర్ల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నంలో ఒక ఇంజనీరింగ్ సెంటర్/ జిసిసిని ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

సిస్కో ఇండియా ఎండి హరీష్ కృష్ణన్ మాట్లాడుతూ, భారతదేశంలో 8,000 మందికి పైగా ఇంజనీర్లతో సహా 16,000 మందికి పైగా సిబ్బంది, 1,000కి పైగా పేటెంట్లు కీలకమైన ఇంజనీరింగ్ విభాగాలను సిస్కో కలిగి ఉందని తెలిపారు. చెన్నయ్‌లోని తయారీ ప్లాంట్ ద్వారా 1బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు, దేశీయ అమ్మకాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో 50వేల మంది యువతను నెట్‌అకాడ్ యాక్సెస్, ఐటీ, ఇతర పరిశ్రమల్లో అత్యంత నైపుణ్యం గల శ్రామిక శక్తిగా అభివృద్ధి చేయడానికి ఎపి ప్రభుత్వంతో గత ఏడాది మార్చిలో ఒప్పందం చేసుకున్నాం, ఈ ప్రోగ్రామ్ ఇప్పటికే అమలులో ఉందని తెలిపారు. విశాఖపట్నంలో ఇన్నోవేషన్ సెంటర్, తిరుపతిలో సిఒఇ, విజయవాడ స్మార్ట్ సిటీ, ఎపి ఫైబర్‌నెట్ (22,500కి.మీ.) ప్రాజెక్టుల్లో తాము భాగస్వామ్యం వహించినట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

## వైద్యపరికరాల తయారీ యూనిట్ పెట్టండి

**అబాట్ ఇండియా ఎండి ఇస్తేయాక్ అంజాద్‌తో మంత్రి లోకేష్**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** యుఎస్‌ఎకి చెందిన ప్రముఖ మెడికల్ డివైసెస్, డయాగ్నస్టిక్స్, న్యూట్రిషన్, ఫార్మాస్యూటిక్స్ తయారీ సంస్థ అబాట్ మేనేజింగ్ డైరెక్టర్ ఇస్తేయాక్ అంజాద్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ఎఎంటిజెడ్, ఇఎంసిలలో ఒకచోట వైద్య పరికరాలు/ డయాగ్నోస్టిక్స్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. నక్కపల్లిలో రాబోయే బల్క్ డ్రగ్ పార్క్‌లో జెనరిక్ మందుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపాదించారు. ఈ పార్క్‌లో అనుకూలమైన భూమి, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, వినియోగ సేవలు, ఇతర రాష్ట్రాలకు మించిన విధానపరమైన మద్దతు ఉంటాయని తెలిపారు. విశాఖపట్నంలో అబాట్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అబాట్ ఎండి అంజాద్ మాట్లాడుతూ తమ సంస్థ భారత్‌లో 400కు పైగా ఫార్మా బ్రాండ్లు, 12వేలకు పైగా ఉద్యోగులను కలిగి ఉందని తెలిపారు. ప్రస్తుతం గోవా, బద్ది (హిమాచల్ ప్రదేశ్), ఝగాడియా (గుజరాత్)లలో తయారీ కేంద్రాలు, ముంబై, న్యూఢిల్లీలలో కార్యాలయాలు ఉన్నట్లు చెప్పారు. పోషకాహారం, ఫార్మా ఉత్పత్తుల కోసం స్థానిక పేరెన్నికగన్న తయారీసంస్థల్లో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అంజాద్ చెప్పారు.

## డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ నెలకొల్పండి

**శాప్ వైస్ ప్రెసిడెంట్ లవ్‌నీష్ చనానాతో మంత్రి లోకేష్**

**అమరావతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్మనీకి చెందిన ప్రముఖ ఎంటర్ ప్రైజ్ సాఫ్ట్‌వేర్, క్లౌడ్, బిజినెస్ ఎఐ అభివృద్ధి సంస్థ 'శాప్ష్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లవ్‌నీష్ చనానాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ గవర్నెన్స్, ఎస్ఎంఇ డిజిటలైజేషన్, నైపుణ్యాభివృద్ధి కోసం 'శాప్ష్ ఆధ్వర్యాన డిజిటల్ గవర్నెన్స్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు 'శాప్ష్ నైపుణ్యాభివృద్ధి, సర్టిఫికేషన్ అందించడానికి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్‌తో కలిసి పనిచేయాలని అన్నారు.

'శాప్ష్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చనానా స్పందిస్తూ భారత్‌లో ఎంటర్‌ప్రైజెస్, ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, వివిధ ప్రభుత్వ విభాగాలకు తాము సాంకేతిక సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. 'శాప్ష్ ల్యాబ్స్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా 'శాప్ష్ రెండవ అతిపెద్ద 'ఆర్ అండ్ డ్షి హబ్ అభివృద్ధి చేస్తోందని, ఇది గ్లోబల్ ప్రొడక్ట్, 'బిజినెస్ ఎఖ్షి విడుదలకు దోహదపడుతుందని తెలిపారు. బెంగళూరులో కొత్తగా 15వేల సీట్లతో ఆర్ అండ్ డి, ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని 'శాప్ష్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చనానా చెప్పారు.

## స్టార్టప్‌ల ప్రోత్సాహానికి ఆర్‌టిఐహెచ్‌లో భాగస్వామ్యంకండి

**● మాస్టర్ కార్డ్ వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ లాహిరితో మంత్రి లోకేష్**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ గ్లోబల్ పేమెంట్స్, టెక్నాలజీ సంస్థ మాస్టర్ కార్డ్ ఇంక్. (యుఎస్‌ఎ) వైస్ ప్రెసిడెంట్ గవర్నమెంట్ ఎఫైర్స్ హెడ్ అభిషేక్ లాహిరితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో భూమి లభ్యత, ఐటి జిసిసి పాలసీ మద్దతుతో ఒక జిసిసి/ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. స్టార్టప్‌లకు మార్గదర్శకత్వం వహించి, వాటిని ప్రోత్సహించడానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో ఫిన్‌టెక్ సలహాదారు సభ్యునిగా చేరాల్సిందిగా ఆహ్వానించారు. ఫైనాన్స్, బ్యాంకింగ్, ఫిన్‌టెక్ రంగాల్లో సిఎస్ఆర్ ద్వారా నైపుణ్యాభివృద్ధి, పి4 కార్యక్రమాల్లో భాగస్వామ్యం వహించాల్సిందిగా విన్నవించారు. మాస్టర్‌కార్డ్ తన 'ప్రైస్‌లెస్ ఎక్స్‌పీరియన్స్‌'ను రాజమండ్రి, కోనసీమ ప్రాంతంలో అమలు చేసింది. పర్యాటకాన్ని ప్రోత్సహించే ఈ చొరవకు సహకరించిన తొలి రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి. ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పర్యాటక, పర్యావరణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి నారా లోకేష్ కోరారు.

మాస్టర్ కార్డు వైస్ ప్రెసిడెంట్ అభిషేక్ లాహిరి మాట్లాడుతూ భారత్‌లో పుణె, గురుగ్రామ్, ముంబై, హైదరాబాద్, బెంగళూరు, వడోదరలో కార్యాలయాల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్న మాస్టర్ కార్డ్ 2వేల మంది ఉద్యోగులను కలిగి ఉందని తెలిపారు. 6వేల మంది టెక్నాలజిస్టులతో ప్రపంచంలో అతిపెద్ద టెక్ హబ్‌ను పుణెలో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్త 'ప్రైస్‌లెస్' ప్లాట్‌ఫామ్ ద్వారా దిండి, తిరుపతి, సూర్యలంక, అరకు/ వైజాగ్‌లను ప్రోత్సహించడానికి ఎపి టూరిజం అథారిటీతో ఎంఓయు చేసుకున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ తాజా ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని అన్నారు.

## కాకినాడలో గ్రీన్ అమ్మోనియా తయారీ, ఎగుమతి కేంద్రం ఏర్పాటుచేయండి

**● యారా పబ్లిక్ ఎఫైర్స్ హెడ్ వైశాలి చోప్రాతో మంత్రి లోకేష్**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రముఖ క్రాప్ న్యూట్రిషన్, ఫెర్టిలైజర్స్, అమ్మోనియా తయారీ సంస్థ యారా ఇంటర్నేషనల్ ఎఎస్ఎ పబ్లిక్ ఎఫైర్ కమ్యూనికేషన్స్ హెడ్ వైశాలి చోప్రాతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ కాకినాడలో గ్రీన్ అమ్మోనియా మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్ పోర్ట్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆహ్వానించారు. ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం సహకారంతో పంటపోషణ సాంకేతికత, డిజిటల్ వ్యవసాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. వైశాలి చోప్రా స్పందిస్తూ యారా ఇండియా (గురుగ్రామ్) పంట పోషణ, వ్యవసాయ శాస్త్రం, డిజిటల్ వ్యవసాయ రంగాల్లో సేవలందిస్తోంది. 17 రాష్ట్రాలలో 1,500 అవుట్‌లెట్‌ల ద్వారా 5.5 మిలియన్ల మంది రైతులకు డిజిటల్‌గా చేరువైందని తెలిపారు. యుపిలోని బాబ్రాలా కాంప్లెక్స్ ద్వారా 1.6 మిలియన్ టన్నుల యూరియా, 0.66 మిలియన్ టన్నుల అమ్మోనియా ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. బయోలాజికల్ క్రాప్ సొల్యూషన్ కోసం కైరాన్ బయోప్రైమ్‌తో భాగస్వామ్యం వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని తెలిపారు.

## కాంపొనెంట్స్ పార్కు అభివృద్ధి చేయండి

**● వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్‌తో మంత్రి లోకేష్**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** చైనాకు చెందిన ప్రముఖ స్మార్ట్ ఫోన్, యాక్సెసరీస్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ (గవర్నమెంట్ ఎఫైర్స్ స్ట్రాటజిక్ ఎంగేజ్ మెంట్)తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గురువారం న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతిలో వివో మొబైల్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

వివో సరఫరాదారుల కోసం ఒక 'కాంపోనెంట్స్ తయారీ పార్క్‌'ను అభివృద్ధి చేయాలని కోరారు. వివో, దాని అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తో కలసి ఒక 'సప్లయ్ చైన్ సమావేశాన్ని' నిర్వహించాలని మంత్రి లోకేష్ సూచించారు. వివో ఇండియా ప్రెసిడెంట్ అర్జిత్ సేన్ మాట్లాడుతూ వివో మొబైల్ ఇండియా ప్రతిఏటా 154.2 మిలియన్ యూనిట్ల మొబైల్ యూనిట్లను తయారీ చేస్తూ స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో 2025నాటికి అగ్రగామిగా ఉందని తెలిపారు. దేశంలో విక్రయించే ఫోన్లలో 99శాతానికి పైగా (మదర్‌బోర్డులు, 90పైగా బ్యాటరీలు, ఛార్జర్‌లతో సహా) గ్రేటర్ నోయిడాలోనే తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఎపి ప్రభుత్వ ప్రతిపాదన లపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చిస్తామని అర్జిత్ సేన్ తెలిపారు.

## అంబటికి ఇడి నోటీసులు

**నేడు విచారణకు హాజరుకానున్న మాజీ మంత్రి**

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో ఆ పార్టీ క్రియాశీలక నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడీ) నోటీసులు జారీ చేసింది. శుక్రవారం విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకుడు మర్రి సుబ్బారెడ్డి, సత్తెనపల్లి మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు రాయపాటి పురుషోత్తంకు సిగ్మా, ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థల నుంచి మద్యం రవాణా సబ్‌కాంట్రాక్ట్ ఇప్పించింది అంబటి రాంబాబేనని ఇడి దర్యాప్తులో తేలిందని పేర్కొంది. దీనికోసం ఎపిఎస్‌బిసిఎల్ అప్పటి ఎండీ వాసుదేవరెడ్డితో ఆయనే మాట్లాడి సిఫార్సు చేసినట్లు వెల్లడైంది. రాష్ట్ర స్థాయిలో మద్యం రవాణా కాంట్రాక్ట్‌ను 2020 నవంబరు నుంచి 2023 డిసెంబరు వరకూ సిగ్మా, 2023 డిసెంబరు నుంచి 2024 డిసెంబరు వరకూ ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్ సంస్థలు నిర్వహించాయి. గుంటూరు1, 3 డిపోల సబ్‌కాంట్రాక్ట్ సుబ్బారెడ్డి, పురుషోత్తం చేపట్టారు. నాలుగేళ్ల పాటు ఇలా రవాణా చేసినందుకు వీరిద్దరి ఖాతాల్లో 19.58 కోట్లు జమైనట్లు ఇడి తేల్చింది. ఈ మొత్తం ఇతర ఖాతాల్లోకి మళ్లినట్లు, నగదు రూపంలో భారీగా విత్‌డ్రాలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ మనీలాండరింగ్ వెనక అంబటి రాంబాబు పాత్ర ఉందని భావిస్తోంది. సుబ్బారెడ్డి, పురుషోత్తంలను ముందుపెట్టి తెరవెనక ఈ వ్యవహారాన్ని అంబటి నడిపించారని అనుమానిస్తోంది. ఈ క్రమంలోనే ఆయన్ను విచారణకు పిలిచింది.

## భోగాపురంలో ల్యాండింగ్‌కు బ్రేక్ నాగ్‌పూర్‌కు విమానం దారి మళ్లింపు!

**● 2 గంటల ఉత్కంఠ.. సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం**



**విశాఖపట్నం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** భారీ వర్షాలు విమాన రాకపోకలపై ప్రభావం చూపాయి. బుధవారం రాత్రి విజయవాడ నుంచి భోగాపురం బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం భోగాపురం విమానాశ్రయంలో ల్యాండ్ కాలేక దారి మళ్లింది. సుమారు రెండు గంటల పాటు ఉత్కంఠ నెలకొన్న అనంతరం విమానం నాగపూర్‌లో సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం రాత్రి 8:35 గంటలకు విజయవాడ నుంచి బయలుదేరిన ఎయిర్ ఇండియా ఐఎక్స్ 1373 విమానం రాత్రి 9:40 గంటలకు భోగాపురంలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే ఆ సమయంలో భోగాపురం పరిసరాల్లో భారీ వర్షం కురుస్తుండటంతో విమానం ల్యాండింగ్‌కు ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. వర్షాల కారణంగా సిగ్నల్ వ్యవస్థలో సమస్యలు తలెత్తినట్లు సమాచారం. దీంతో భోగాపురంలో ల్యాండింగ్‌కు అవకాశం లేకపోవడంతో విమానాన్ని నాగపూర్ వైపు దారి మళ్లించారు. విమానంలో రాష్ట్ర మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్ కూడా ఉన్నారు. భోగాపురంలో ల్యాండింగ్ కాకపోవడంతో ప్రయాణికుల్లో కొంతసేపు ఆందోళన నెలకొంది. చివరకు దాదాపు రెండు గంటల ఉత్కంఠ అనంతరం విమానంనాగపూర్‌లో సురక్షితంగా ల్యాండ్ కావడంతో ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# గుజరాత్ సిఎంతో మంత్రి లోకేష్ భేటీ

**● కోస్ట్ టు కోస్ట్ వాణిజ్య కారిడార్ ఏర్పాటును పరిశీలించమని భూపేంద్ర పటేల్‌కు విజ్ఞప్తి ● టిటిడి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి కేటాయించాలని వినతి ● విజయవాడ ఉత్సవ్‌కు రావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానం**



గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ దృశ్యం

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో మంత్రి లోకేష్ గాంధీనగర్‌లో భేటీ అయ్యారు. తీరప్రాంత రాష్ట్రాల వృద్ధి, పారిశ్రామిక నియంత్రణ సడలింపు, ఆర్థిక సంస్కరణలు వంటి కీలక జాతీయ విధాన చర్చల్లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్ ఏకతాటిపై ఉండాలని కోరారు. పశ్చిమ తీరంలోని గుజరాత్, తూర్పు తీరంలో గేట్‌వేగా ఉన్న ఆంధ్రప్రదేశ్ సమన్వయంతో ముందుకు సాగితే సముద్ర, పోర్టుల ఆధారిత పరిశ్రమ పెద్దఎత్తున అభివృద్ధి సాధిస్తుందన్నారు. గుజరాత్ మోడల్ సముద్ర రవాణా అభివృద్ధిలో భాగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట నాన్ మేజర్ పోర్టులను ఎపి అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రైవేట్ పోర్టు కన్సెషన్లు, పోర్టుల ఆధారిత పారిశ్రామికీకరణలో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ద్వైపాక్షిక లాజిస్టిక్స్, వాణిజ్య కారిడార్ ఆవశ్యకతను మంత్రి లోకేష్ వివరించారు. గుజరాత్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గిఫ్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్‌ను ఆదర్శంగా తీసుకొని నూతన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో పెద్దఎత్తున పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి లోకేష్ చెప్పారు. దేశంలో అంతర్జాతీయ ఆర్థిక సేవలు, ఆవిష్కరణలకు గిఫ్ట్ ఐఎఫ్ఎస్‌సి ల్యాండ్ మార్క్‌గా నిలిచిందని కొనియాడారు. అదే తరహాలో విశాఖపట్నం, అమరావతిలో ఆధునిక బిజినెస్ డిస్ట్రిక్ట్‌లను అభివృద్ధి చేయడానికి ఎపి అమలు చేస్తున్న వ్యూహాలను వివరించారు. గిఫ్ట్ సిటీలోని సింగిల్‌విండో క్లియరెన్స్, డెవలపర్ ప్రోత్సాహకాలు, నియంత్రణ నిర్మాణాలపై ద్వైపాక్షిక పరిజ్ఞాన మార్పిడికి మద్దతు అందించాలని కోరారు. ఎపిలో సెమీకండక్టర్ గ్రీన్ ఎనర్జీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తూ పారిశ్రామిక సప్లయ్ చైన్‌తో అనుసంధానిస్తున్నామని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ (కాకినాడ హబ్), పారిశ్రామిక స్మార్ట్ సిటీలు (కొప్పర్తి, ఓర్వకల్లు), టెక్నాలజీ వర్క్‌ఫోర్స్ తయారీతో ఎపి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతోందని మంత్రి లోకేష్ చెప్పారు.

**విజయవాడ ఉత్సవ్‌కు రండి:** అక్టోబరు 11 నుండి 20 వరకు పున్నమి ఘాట్ వేదికగా జరగనున్న విజయవాడ ఉత్సవ్‌కు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. గోదావరి పుష్కరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ 2027 గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా గుజరాత్ సిఎంను మంత్రి లోకేష్ కోరారు. గుజరాత్‌లో టిటిడి ఆధ్వర్యాన శ్రీవారి ఆలయ నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నా మని, ఇందుకు అవసరమైన భూమి కేటాయించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఉన్నారు.

## అసోం సిఎంకు ఇంద్రకీలాద్రి దసరా ఉత్సవాల ఆహ్వానం



**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ ఇంద్రకీలాద్రిపై నిర్వహించనున్న శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవాలకు రావాలని అసోం సిఎం హిమంత బిశ్వ శర్మను మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం గువహటిలో కలిసి ఆహ్వానించారు. అసోం పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి సత్యకుమార్, ఎంపి చిన్ని విజయవాడ దసరా ఉత్సవాల విశిష్టతను వివరించారు. ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మని దర్శించుకుని, విజయవాడ దసరా నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని అసోం సిఎంను కోరారు. విజయవాడ నగర సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటే లక్ష్యంతో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్‌'కు కూడా హాజరుకావాలని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను వారు కోరారు. విజయవాడ దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్ ద్వారా నగర ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని దేశవ్యాప్తంగా మరింతగా పరిచయం చేయనున్నట్లు తెలిపారు.

## కొండచరియలు, ఘాట్ రోడ్డు రిటైనింగ్ వాల్ పటిష్టతపై ప్రత్యేక దృష్టి

**● ఇంద్రకీలాద్రిపై ఇఒ విస్తృత క్షేత్రస్థాయి పరిశీలన ● అకాల వర్షాల నేపథ్యంలో పరిశీలన**

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** కొండచరియలు, ఘాట్ రోడ్డు రిటైనింగ్ వాల్ పటిష్టతపై ప్రత్యేక దృష్టి భక్తుల రక్షణే ప్రథమ ప్రాధాన్యం అని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ వికె శీనా నాయక్ తెలిపారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాల సందర్భంగా ఇఒ ఆలయమంతా గురువారం విస్తృత పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మహా మండపం 6వ అంతస్తులోని మెయిన్ స్టోర్స్‌ను కొత్త అన్నదాన భవనం సెల్లార్‌కు తక్షణమే తరలించాలని ఆదేశించారు. చిన్న రాజగోపురం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం, నటరాజ స్వామి ఆలయ పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఘాట్ రోడ్డు మీదుగా కాలి నడకన ఓం టర్నింగ్ వద్ద కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న సున్నితమైన ప్రాంతాలను, రక్షణగా నిర్మించిన రిటైనింగ్ వాల్ పటిష్టతను, ఘాట్ రోడ్డు దిగువ భాగం వరకు నడక మార్గాలను క్షుణ్ణంగా పరిశీలన చేశారు. వర్షాల కారణంగా కొండపై నుండి మట్టి, రాళ్లు లేదా కొండచరియలు జారిపడే ప్రమాదం ఉన్న ప్రాంతాలలో రిటైనింగ్ వాల్ పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఘాట్ రోడ్డులో ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనుల పురోగతిని సమీక్షించిన ఇఒ, వర్షపు నీరు ఎక్కడా రోడ్డుపై నిల్వ ఉండకుండా వేగంగా డ్రైనేజీ ద్వారా కిందకు వెళ్లేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్.రమ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ సేవలో డా. ఎం.వి. సింహాచల శాస్త్రి:** ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ వారిని సుప్రసిద్ధ, అగ్రశ్రేణి హరికథా కళాకారుడు, డాక్టర్ ముప్పవరపు వేంకట సింహాచల శాస్త్రి గురువారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికిన ఇఒ వి.కె. శీనా నాయక్ అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచన మండపంలో వేద పండితులు వారికి వేద మంత్రోచ్ఛారణలతో దివ్యాశీస్సులు అందజేశారు. ఇఒ వి.కె. శీనా నాయక్ అమ్మవారి శేషవస్త్రం సమర్పించి, చిత్రపటం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.



**తెగిపడ్డ విద్యుత్ తీగలు**

## విద్యుద్ఘాతంతో తల్లీకొడుకు దుర్మరణం

**బాపట్ల జిల్లా జమ్ములపాలెంలో దుర్ఘటన**

**బాపట్ల. సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం ఒకే కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెంలో గురువారం ఉదయం చోటుచేసుకున్న ఘోర విద్యుత్ ప్రమాదంలో కన్నతల్లి, ఆమె కుమారుడు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గుండెలను పిండేసే ఈ దృశ్యం గ్రామాన్నంతటినీ కన్నీరు పెట్టించడమే కాక, శాఖ తీరుపై తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తమయ్యేలా చేసింది.

స్థానికుల కథనం ప్రకారం చెరువు జమ్ములపాలేనికి చెందిన ముద్రబోయిన రమాదేవి (50), ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు (32) గురువారం ఉదయం పనుల నిమిత్తం బయలుదేరగా తెగిన విద్యుత్ వైర్ తగిలి తొలుత తల్లి రమాదేవి మృతి చెందారు. విషయాన్ని గమనించిన కుమారుడు తల్లిని రక్షించబోయి అతను కూడా మృతి చెందాడు. వాయుగుండం ప్రభావంతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో నివాస గృహాల మీదుగా ఉన్న పాతబడిన విద్యుత్ వైర్లు తెగిపడటంతో, సరఫరా అవుతున్న విద్యుత్ షాక్‌కు గురై రమాదేవి, వెంకటేశ్వర్లు ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తల్లీ కొడుకులు విలవిలలాడుతూ ప్రాణాలు వదలడంతో గ్రామంలో శోకసంద్రం అలుముకుంది.

## గోడకూలి బాలుడు మృతి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** భారీ వర్షాలకు గడ్డి ఇల్లు మట్టి గోడ కూలి బాలుడు మృత్యువాత పడ్డ సంఘటన కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం గాడిమొగ పంచాయితీ చినవలసల గ్రామంలో జరిగింది. స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న మల్లాడి లక్ష్మీనారాయణ(8) తన ఇంటి ఎదురుగా ఉన్న పాతబడిన ఇంటి వద్ద ఆడుకుంటున్న సందర్భంలో గోడ కూలిపోయింది. ఈ ప్రమాదంలో లక్ష్మీనారాయణ గోడ మట్టిలో ఇరుక్కుని మృత్యువాత పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. తన బిడ్డ జాడ కనిపించడం లేదని బ్రతుకుదెరువు కోసం రొయ్యల కంపెనీ పనికి వెళ్లి వచ్చిన తల్లికి ఇంటి ఎదురుగా గోడ క్రింద బిడ్డ కాళ్ల పాదాలు కనపడటంతో తల్లి జయలక్ష్మి భోరున విలపిస్తూ బంధువుల సహాయంతో బాలుడిని బయటకు తీసింది. స్పృహ కోల్పోయి ఉన్న బాలుడుని తాళ్ళరేవు సిహెచ్‌సికి తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి అప్పటికే బాలుడు మృతి చెందినట్లు తెలిపారు. రెండేళ్ల క్రితం భర్తను కోల్పోయిన మహిళ ఇప్పుడు బిడ్డను కోల్పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్న తీరు అందరినీ కంటతడి పెట్టించింది. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

**వేలాడుతున్న విద్యుత్ వైర్**

## కరెంట్ తీగ తగిలి తల్లీ, కూతురు మృతి

**● అనకాపల్లి జిల్లా నాతవరంలో దుర్ఘటన**





**నర్సీపట్నం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో హఠాత్తుగా విద్యుత్ వైర్ తెగిపడి వేలాడుతుండటంతో ఆ విద్యుత్ వైర్లు తాకి చోటు చేసుకున్న ప్రమాదంలో అక్కడికక్కడే తల్లీకూతుళ్ల మృతి చెందిన సంఘటన అనకాపల్లి జిల్లా నాతవరం మండలం నాతవరం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. ఆ విద్యుత్తు వైర్ల ప్రమాదంలో తల్లి కూతుర్లను వారిని రక్షించేందుకు వెళ్లిన అల్లుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషాద ఘటన నాతవరం మండలం గొల్లవీధిలో గురువారం తెల్లవారుజామున సుమారు 3.30 గంటల సమయంలో చోటుచేసుకుంది. గొల్లవీధికి చెందిన గొంప అప్పారావు, చిన్నబాబు ఇంటి వద్ద విద్యుత్ సర్వీస్ లైన్‌కు సంబంధించిన సపోర్టింగ్ జీఐ వైర్ నిరంతర వర్షాలకు తడిసి, సర్వీస్ వైరుకు ఉన్న ప్లాస్టర్లు విడిపోవడంతో తెగిపోయినట్లు తెలుస్తోంది. దీంతో ఆ వైర్ ఇంటి పైకప్పు నుంచి వరండాలో వేలాడుతూ ఉంది. ఇంట్లో నిద్రిస్తున్న రొంగల జానకి (28) బాత్రూంకు వెళ్లేందుకు బయటకు వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తు వేలాడుతున్న వైర్ తగలడంతో విద్యుత్ షాక్‌కు గురయ్యారు. జానకి కేకలు విన్న ఆమె తల్లి గొంప మంగ (55) కుమార్తెను కాపాడేందుకు పరుగున రాగా ఆమె కూడా విద్యుత్ షాక్‌కు గురయ్యారు. ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. కుమార్తె, అత్త విద్యుత్ షాక్‌కు గురైన విషయం తెలుసుకున్న జానకి భర్త రొంగల నాగరాజు (32) వారిని రక్షించేందుకు ప్రయత్నించాడు. చెక్క కర్ర సహాయంతో విద్యుత్ వైర్‌ను తొలగించేందుకు ప్రయత్నించగా అతనికి విద్యుత్ షాక్ తగిలింది. దీంతో నాగరాజు గాయపడ్డాడు. గాయపడిన నాగరాజును వెంటనే 108 అంబులెన్స్‌లో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. తల్లీకూతుళ్ల మృతి చెందడం, వారిని రక్షించేందుకు వెళ్లిన అల్లుడు తీవ్రంగా గాయపడటంతో గొల్లవీధిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి ఆస్పత్రి వద్దకు చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## మాదాపూర్ యువతి మృతి కేసులో.. నిందితుడి ఆత్మహత్యాయత్నం

**విశాఖపట్నం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** హైదరాబాద్ మాదాపూర్‌లోని ఓయోలో యువతి మృతి కేసులో నిందితుడిగా ఉన్న శ్రీనివాస రవితేజ విశాఖలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు సమాచారం. అనకాపల్లి జిల్లా పరవాడ మండలం ఏడుమెట్ల మర్రిపాలెం గ్రామానికి చెందిన రవితేజ తన స్వగ్రామంలోని ఇంట్లోనే ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. విషయం గుర్తించిన కుటుంబ సభ్యులు వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించగా, ప్రస్తుతం అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఈ ఘటనపై పరవాడ పోలీసులు హైదరాబాద్ పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. మాదాపూర్‌లోని ఓయోలో యువతి మృతి కేసుకు సంబంధించి ఇప్పటికే దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలో రవితేజ ఆత్మహత్యాయత్నం ఘటనపైనా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. రవితేజ ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు ఏమిటన్నది తెలియాల్సి ఉంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో వెల్లడికావాల్సి ఉంది.

25-9Pg6exHMNWJQE.qxd OK:25-9Pg6exHMNWJQE.qxd 1/1/02 7:18 AM Page 1



## రైలు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

- బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు



**టెక్కలి (శ్రీకాకుళం జిల్లా), సెప్టెంబరు 24 ప్రభాతవార్త :** టెక్కలి రైలు ప్రమాదంలో మృతిచెందిన నలుగురు యువకుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం అందించనున్నట్లు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు గురువారం భీంపురం, డమర, మెలియాపుట్టి గ్రామాల్లో మృతుల కుటుంబాల నివాసాలకు వెళ్లి మంత్రి అచ్చెన్నాయుడు పరామర్శించారు. బాధిత కుటుంబాలను ఆయన పరామర్శించి, ఆత్మీయులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పి, ఈ విషాద సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చిన్న వయసులోనే యువకులు రైలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. కష్టకాలంలో ఆయా కుటుంబాలకు తోడుగా నిలుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు మామిడి గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, ఎఎంసి ఛైర్మన్ బగాది శేషగిరిరావు పాల్గొన్నారు.

## యువతకు ఉద్యోగాలు కూటమి నైజం..
# రౌడీయిజం జగన్ నైజం!

- రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** యువతకు ఉద్యోగాలు కూటమి నైజం.. రౌడీయిజం జగన్ నైజమని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం, చంద్రబాబు అక్రమ అరెస్ట్ వరకు కొనసాగి వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు మంత్రి నారా లోకేష్ అన్ని న్యాయపరమైన అడ్డంకులను ఛేదించి 16,000 మందికి పైగా ఉపాధ్యాయ ఉద్యోగాలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేశారని కొనియాడారు. రిక్రూట్‌మెంట్ విధానంపై లోకేష్ స్వయంగా అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పూర్తి వివరాలు వెల్లడించడమే కాకుండా బహిరంగ చర్చకు రావాలని మూడుసార్లు సవాల్ విసిరినా జగన్‌కు అసెంబ్లీకి వచ్చే ధైర్యం లేకపోయిందన్నారు. శాప్ కార్యాలయం వద్ద నిరసనల పేరుతో వీరంగం సృష్టించిన వారిలో 60 నుంచి 70 శాతం మంది నేరచరిత్ర కలిగిన రౌడీషీటర్లు, పోక్సో కేసులు, హత్యాయత్నం కేసులు, బ్లేడ్ బ్యాచ్‌లతో సంబంధాలు ఉన్నవారేనని ఫొటోలు, కేసుల వివరాలతో సహా హోం మంత్రి మీడియా ముందు




బట్టబయలు చేశారు. ఇటువంటి నేరగాళ్లను జెన్‌జీయువత అంటూ అమాయక విద్యార్థులుగా చిత్రీకరిస్తూ, 'వి స్టాండ్ విత్ రాజ్‌పాల్' అంటూ పోస్టర్లు వేసుకుని గవర్నర్ వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయడం వైసిపి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. చదువుకునే యువతను రాజకీయ స్వార్థానికి రౌడీలుగా మార్చే కుట్రలను తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను అప్రమత్తం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులపై దాడికి తెగబడిన రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తుల వికృత చేష్టలన్నీ సిసిటివి ఫుటేజీల్లో రికార్డయ్యాయని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, రౌడీయిజంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర హెచ్చరికలు చేశారు.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో ఘర్షణ

- ఐదుగురికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు

**అంబాజీపేట, సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** గణేష్ నిమజ్జన ఊరేగింపులో రెండు సామాజిక వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఆరు గురికి తీవ్ర గాయాలు కావడంతో అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంఘటనా స్థల ానికి పి.గన్నవరం సిఐ రుద్రరాజు భీమరాజు, అంబాజీపేట ఎస్ఐ షేక్ సుభానిలు చేరుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబాజీపేట మండలంలోని గంగలకుర్రు పంచాయతీ పరిధిలోని గుంటమామిడి తోటకు చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి ఊరేగింపు నిర్వహించారు. గుంటమామిడితోట నుండి శెట్టిబలిజ సామాజిక వర్గం ఊరేగింపుగా వెళ్తూ గంగలకుర్రు గ్రామంలో రావులమ్మ ఆలయం మీదుగా కాపు సామాజిక వర్గానికి చెందిన గణేష్ ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తుండగా ఊరేగింపును అక్కడ నిలుపుదల చేసి భారీ శబ్దంతో జగన్మోహన్ రెడ్డి పాటలతో పాటు వైసిపి జెండాలను ఎగరవేస్తూ వీరంగం సృష్టించారు. దీంతో గంగలకుర్రుకు చెందిన గణపతి ఆలయ కమిటీ సభ్యులు ఊరేగింపును ముందుకు తీసుకు వెళ్లాల్సిందని కోరగా మాట మాటా పెరిగి కొట్లాటకు దారి తీసింది. దీంతో గంగలకుర్రుకు చెందిన జయను నరసింహామూర్తి, జయను లక్ష్మీ నారాయణ, జయను మల్లికార్జునరావు, యాళ్ల వర ప్రసాద్, మేడేపల్లి సతీష్, అరిగెల బాలసు బ్రమణ్యంకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. విద్యుత్ దీపాల అలంకరణలో భాగంగా పాతిన కర్రలను పెకలించి తమ వారిపై సుమారు 40 మంది దాడి చేశారని స్థానికులు తెలిపారు. ఇదిలా ఉండగా గుంట మామిడితో టకు చెందిన వారికి కూడా గాయాలైనట్లు సమాచారం.

## విఆర్ఓల రాష్ట్ర సంఘ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ కార్యవర్గ పదవీకాలం పూరయినందున నూతన కార్యవర్గం ఏర్పాటుకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎన్నికల అధికారి ఎ.పి.రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబ్రోలు కృష్ణమూర్తి, సహాయ ఎన్నికల అధికారి బత్తిన రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబరు 2వ తేదీన విజయవాడ రెవెన్యూ భవన్ లో ఉదయం 10 గంటలకు నామినేషన్ పత్రాల జారీతో ఎన్నికల ప్రక్రియ మొదలై, నామినేషన్ల స్వీకరణ, నామి నేషన్ల పరిశీలన, నామినేషన్ల జాబితా ప్రచు రణ, నామినేషన్ల ఉపసంహారణ, మధ్యాహ్నం 1.30కి ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల జాబితా ప్రకటన, మధ్యాహ్నం 3 గంటలనుండి ఎన్ని కలు నిర్వహణ, ఆదే రోజు ఎన్నికల ఫలితాల ప్రకటన, ప్రమాణ స్వీకారం ఉంటుందని ఎన్నికల అధి కారులు తెలిపారు. అధ్యక్షుడు, సహాధ్యక్షులు, ఉపాధ్యక్షు లు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శి, ప్రచార కా ర్యదర్శి, కోశాధికారి, 8మందికార్యవర్గ సభ్యులను ఎన్నుకుంటారు.

## స్థానిక పోరులో గెలుపే లక్ష్యం

- వైసిపి శ్రేణులకు పార్టీ అధినేత జగన్ దిశానిర్దేశం

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వైసిపి శ్రేణులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసుల బలం, అడ్డదారుల్లో గెలిచేందుకు సిఎం చంద్రబాబు ఎన్నో కుట్రలు చేస్తారని, వాటన్నింటినీ ఎదుర్కొనేందుకు అంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. వైయస్సార్‌సిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ ఎన్నికల్లో పార్టీ నుంచి బలమైన అభ్యర్థులను రంగంలోకి దించాలని, వీలైనంత వేగంగా ఆ అభ్యర్థుల ఎంపిక పూర్తి చేయాలని నిర్దేశించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి వీలైనంత త్వరగా ప్రజాదరణ కలిగిన మంచి అభ్యర్థులను గుర్తించాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ఏకపక్షంగా కాకుండా పార్టీలోని ప్రతి ఒక్కరి అభిప్రాయాలను సేకరించి, పలు దఫాలుగా విస్తృత చర్చలు జరిపిన తర్వాతే తుది జాబితాను ఖరారు చేయాలని ఆదేశించారు. ఇప్పుడు ఎంపిక చేసే అభ్యర్థులు రాబోయే సాధారణ ఎన్నికలకు బలమైన పునాదిగా



నిలుస్తారని పేర్కొన్నారు. ఈ రెండున్నరేళ్ల చంద్రబాబు పాలనలో వైఫల్యాలు, మోసాలు, వెన్నుపోట్లను ప్రజలకు గట్టిగా వివరించాలి. వెన్నుపోటు పార్టీ కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న దారుణాలనూ ప్రస్తావించాలి. వీటన్నింటితో పాటు, చంద్రబాబు పాలన వల్ల ప్రజలకు జరిగిన నష్టాలను, కష్టాలను సమగ్రంగా చెప్పాలని వైయస్ జగన్ నిర్దేశించారు. ఈ సమావేశంలో వైసిపి రీజినల్ కో-ఆర్డినేటర్లు బొత్స సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వైవి సుబ్బారెడ్డి, కురసాల కన్నబాబు, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, పివి మిధున్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పాలన పొడిగింపు

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో 11 మున్సిపల్ కార్పొరేషన్‌లు, 75 మున్సిపాలిటీల్లో ప్రత్యేక అధికారుల పాలన మరో మారు ప్రభుత్వం పొడిగించింది. ఎన్నికైన కార్పొరేషన్లు మున్సిపాలిటీలు నగర పంచాయతీల పదవీకాలం పూర్తి కావడంతో ఈ ఏడాది మార్చి 18 నుంచి ప్రత్యేక అధికారుల పాలన అమల్లోకి వచ్చింది. ఈనెల 17తో ఆరు మాసాల కాలం పూర్తి కావడంతో పొడిగింపు ఉత్తర్వులు అనివార్యం అయ్యాయి. మరో ఆరు నెలలు లేదా ఎన్నికల జరిగి పాలకవర్గాలు వచ్చిన సమయం వరకు ఈ ప్రత్యేక అధికారుల పాలన కొనసాగిస్తూ మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులు ఇచ్చారు.

## నీట్ పిజిలో మలక ఈశ్వర్ రెడ్డికి 361వ ర్యాంక్

- వేమారెడ్డిపల్లి యువ వైద్యుడి ప్రతిభకు అభినందనల వెల్లువ

**అనంతపురం, సెప్టెంబరు 24 ప్రభాతవార్త బ్యూరో:** నీట్ పిజ ఫలితాల్లో శ్రీ సత్యసాయి జిల్లా ఓడి చెరువు మండలం వేమారెడ్డిపల్లికి చెందిన డాక్టర్ మలక ఈశ్వర్ రెడ్డి అఖిల భారత స్థాయిలో 361వ ర్యాంక్ సాధించి సత్తా చాటారు. మధ్యతరగతి రైతు మలక చిదంబరెడ్డి-సునందమ్మ కుమారుడైన ఈశ్వర్ రెడ్డి ప్రతిష్టాత్మక వైద్య ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు. నీట్ పిజి పరీక్షలో మంచి ర్యాంక్ సాధించడం ద్వారా డాక్టర్ ఈశ్వర్ రెడ్డి తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఈశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తన విజయానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, గురువుల మార్గదర్శకత్వం, నిరంతర కృషి కారణమని తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి వైద్యుడిగా ఎదిగి, సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.



## 'డోంట్ మిస్ ఎ బీట్'తో గుండె ఆరోగ్యంపై ప్రజల్లో చైతన్యం

- 29న కర్నూలులో ప్రపంచ హృదయ దినోత్సవాలు
- ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించిన సిఎస్ సాయిప్రసాద్

**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచ హార్ట్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 29వ తేదీన కర్నూలులోని ఎక్యాంప్‌లో ఉన్న కర్నూల్ హెల్త్ క్లబ్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక ప్రచార పోస్టర్‌ను గురువారం విజయవాడలోని చీఫ్ సెక్రటరీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జి.సాయిప్రసాద్, కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ కార్యదర్శి, ప్రముఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ పి. చంద్రశేఖర్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ టి. సాయిసుధీర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న ఆధునిక జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి తదితర కారణాలతో గుండె సంబంధిత సమస్యలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గుండె ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ప్రపంచ హృదయ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ ఏడాది 'డోంట్ మిస్ ఎ బీట్' అనే నినాదంతో గుండె ఆరోగ్యంపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు, వైద్య ప్రముఖులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# తిరుమల సమాచారం

## వేడుకగా బాగ్‌సవారీ

- అప్రదక్షణగా మలయప్ప ఉత్సవర్లు విహారం



**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన మరుసటిరోజు గురువారం సాయంత్రం తిరుమలలో శాస్త్రోక్తంగా బాగ్‌సవారీ జరిగింది. ఆలయంలో సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు వెనుకకు బాగ్‌సవారీగా వెళ్ళారు. అక్కడ విశేషపూజలు నిర్వహించి అనంతరం తిరిగి ఆలయంకు చేరుకున్నారు. అంతకుముందు శ్రీవారి ఆలయానికి నైరుతి దిశగా ఉన్న పురుశైవారి తోటలో అనంతాళ్వారు వంశీకులు భాగ్‌సవారి ఉత్సవం సందర్భంగా నాళాయరా దివ్య ప్రబంధం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ సిహెచ్ వెంకయ్య చౌదరి, సివిఎస్ఒ కె.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.




## బ్రహ్మోత్సవాలనంతరం కనిపించని భక్తుల రద్దీ

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారికి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైబవంగా ముగిశాయి. అయినా గురువారం తిరుపతి,తిరుమలలో పెద్దగా భక్తుల రద్దీ కనిపించలేదు. పవిత్రమైన పెరటాసిమాసం తిరుమల శనివారాలు మొదలైనా పెద్దగా భక్తుల కదలికలు లేవు. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు తిరుపతి అలిపిరిలో వాహనాలు పరిమితంగానే రావడం జరిగింది. తిరుపతిలో టైమ్‌స్లాట్ ఉచిత సర్వదర్శనం టోకెన్లు జారీచేసే మూడు ప్రాంతాల్లో కూడా పెద్దగా భక్తులు కనిపించలేదు. సాధారణంగానే పెరటాసి మాసంలో స్వామివారిని దర్శించుకుంటే అంతా మంచి జరుగుతుందని దక్షిణాంత్ర ప్రాంతాల భక్తుల విశ్వాసం. ప్రధానంగా తమిళ భక్తులకు అత్యంత పవిత్రమైన మాసం. బ్రహ్మోత్సవాల ముందే సాధారణ రోజుల్లోనూ తిరుమలలో వైకుంఠం-2లో 35 కంపార్టుమెంట్లలో నిండిపోయి సర్వదర్శనానికి భక్తులు కిలోమీటర్లు రోడ్డుపై బారులుతీరడం కనిపించింది. అలాంటిది గత రెండు రోజులుగా పెద్దగా భక్తులు తిరుమలకు రాలేదు. బుధవారం ఉదయం కూడా శ్రీవారి దర్శనానికి నేరుగా లైన్లు అనుమతించారు. రాత్రి వరకు 67,632మంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.91కోట్లు చేకూరింది.

## పెంచలకోనలో వైభవంగా శ్రీవారి పవిత్రోత్సవాలు

**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 24 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారికి వైభవంగా పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం ఉదయం వేద, ద్విప్రబంధ పారాయణాలు, ద్వాతోరణ, ధ్వజ కుంభారాధన, మహాకుంభారాధన, చక్రబ్జమండల ఆరాధన, అగ్ని ప్రతిష్ట, విశేష హోమాలు, నిర్వహించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పసుపు, కుంకుమ, చందనం, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అనంతరం ప్రాయశ్చిత్త హోమం నిర్వహించి శ్రీవారికి పవిత్రములను సమర్పించారు. సాయంత్రం వేద, దివ్య ప్రబంధ పారాయణాలు, విశేష హోమం నిర్వహించి ఉభయ దేవేరులతో శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారిని తిరుచ్చి పల్లకిపై వుంచి క్షేత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ ఇఒ జనార్ధన్ రెడ్డి, ఆలయ సూపరిడెంట్ పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచల పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, అర్చక స్వాములు మధు స్వామి, రవి స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలాజీ స్వామి, మోక్షజ్ఞ స్వామి, వేదపండితులు త్రినాధ్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి, పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.



## డిసెంబరులో తిరుపతి వేదికగా డిజిపిల సదస్సు

- హాజరుకానున్న ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా

**తిరుపతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి వేదికగా డిసెంబరులో 61వ అఖిల భారత డిజిపిల సదస్సు జరుగనుంది. ఈ సదస్సుకు ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల డిజిపిలు రానున్నారు. పలు కీలక అంశాలపై, అంతర్జాతీయంగా శాంతిభద్రతలు, నేరాలనియంత్రణ, భద్రతపై చర్చ జరిగే అవకాశం ఉంది. తిరుపతికి సమీపంలోని ఐసర్ క్యాంపస్‌లో ఈ కీలక సమావేశంజరగనుంది. జాతీయ భద్రత, పోలీసు వ్యవస్థ పనితీరు వంటి కీలక అంశాలపై చర్చించే ఈ సదస్సు ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఈ సమావేశంలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కూడా పాల్గొననున్నారు.



## డిసెంబరు 5 నుండి కార్తీక బ్రహ్మోత్సవాలు

- భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల తరహాలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను టిటిడి అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించనుంది. ఇందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. డిసెంబరు 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరగనున్న అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై గురువారం టిటిడి పరిపాలనా భవనంలో వివిధ శాఖల అధికారులతో జెఇఒ సమీక్ష నిర్వహించారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు ఈ ఏడాది గత ఏడాదితో పోలిస్తే 15 నుండి 20 శాతం వరకు భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని జెఇఒ డాక్టర్ శరత్ సూచించారు. అమ్మవారి కృపతో బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగేలా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో టిటిడి సిఇ మనోహారం, పద్మావతి అమ్మవారి ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, డిఎఫ్ఒ డి. ఫణికుమార్ నాయుడు, ఎఇ వేంకటేశ్వర్లు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒ గిరిధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఓ అద్భుత దర్శనం!

- సినీ పాటల రచయిత చంద్రబోస్



**తిరుపతి, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శనం అనంతరం తిరుగు ప్రయాణంలో ఓ అద్భుతమైన దర్శనం కలిగిందని సినీ పాటల రచయిత చంద్రబోస్ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీవారి దర్శనానంతరం గురువారం తిరుపతి తిరుమలనగర్‌లోని ఈశానేశ్వరస్వామిని దర్శంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తన కుమారుడికి వివాహమైన సందర్భంగా కుటుంబ సమేతంగా తిరుమలకి వచ్చామని, బ్రహ్మాండమైన దర్శనం జరిగిందన్నారు. తిరుగుప్రయాణంలో మంగళం పరిధిలోని తిరుమలనగర్‌లోని ఈశానేశ్వర నవలింగ క్షేత్రాన్ని సందర్శించి స్వామి అనుగ్రహం, ఆశీస్సులు పొందామన్నారు.

## అచ్యుతం, శ్రీపథం అభివృద్ధి పనులు గడువులోపు పూర్తి చేయాలి

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తుల వసతి సౌకర్యాలను మరింత మెరుగు పరిచే లక్ష్యంతో తిరుపతిలో నిర్మాణంలో ఉన్న అచ్యుతం, శ్రీపథం భవనాల అభివృద్ధి పనులను టిటిడి జెఇఒ డాక్టర్ ఎ. శరత్ గురువారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గదులు, డార్మిటరీలు, పిఎసి, గదుల బుకింగ్, లాకర్లు, శ్రీవారి సేవకుల సౌకర్యాలకు సంబంధించిన పనులను జెఇఒ పరిశీలించారు. నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ మనోహారం, ఎస్ఇ వేంకటేశ్వర్లు, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ సెల్వం, విఎస్ఒ గిరిధర తదితర అధికారులు పాల్గొన్నారు.



## తిరుచానూరు పద్మావతి అమ్మ పవిత్రోత్సవాలు ప్రారంభం

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** అమ్మలగన్న అమ్మ సిరులతల్లి తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో గురువారం ఉదయం పవిత్రోత్సవాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు పద్మావతి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్ర నామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఆలయం నుండి యాగశాలకు వేంచేపు చేశారు. ఉదయం 8 గంటల నుండి ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాధి మండల పూజ, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠ, పవిత్ర ప్రతిష్ఠ నిర్వహించారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4.30 గంటల వరకు కృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లతో, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు జరిపించారు.





## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా వుండాలి

**తిరుమల, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో తెలుగు ప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారిని ఎమ్మెల్సీ కళ్యాణి, మాజీ ఎంపి భరత్, సినీ పాటల రచయిత చంద్రబోస్ దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

25-9Pg7exHMNWJQE.qxd:25-9Pg7exHMNWJQE.qxd 1/1/02 6:13 AM Page 1



# ఏజెన్సీలో కుండపోత వర్షం, స్తంభించిన రాకపోకలు

● చీకటిలో గిరిజన గ్రామాలు.. ఉధృతంగా వాగులు

**కొయ్యలగూడెం రూరల్, సెప్టెంబరు24, (ప్రభాతవార్త):** ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో కురుస్తున్న కుండపోత వర్షాలతో జనజీవనం స్తంభించింది. కొయ్యలగూడెం మండలం కన్నాపురం వద్ద తూర్పు, పడమర కాలువలు ఉప్పొంగడంతో పోలవరం వెళ్లే ప్రధాన రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఉద్యోగులు, వైద్య సిబ్బంది, గిరిజనులు గంటల తరబడి రహదారిపైనే నిలిచిపోయారు. వేంపాడు వద్ద కొండవాగు ఉధృతికి ప్రధాన రహదారి కొట్టుకుపోవడంతో గుబ్బల మంగమ్మ ఆలయం, తెలంగాణలోని అశ్వారావుపేటకు వెళ్లే మార్గం మూసుకుపోయింది. పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో పదుల సంఖ్యలో గిరిజన గ్రామాలు విద్యుత్ లేక చీకటిలో ఉన్నాయి. ప్రమాదకర వాగులు, వంతెనల వద్ద రెవెన్యూ, పోలీసు సిబ్బందితో పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఉధృతంగా ప్రవహించే వాగులను దాటేందుకు, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీల కోసం వెళ్లేందుకు ఎవరూ ప్రయత్నించవద్దని అధికారులు హెచ్చరించారు.

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు

● మంత్రి నారాయణ



**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** వర్ష ప్రభావిత జిల్లాల్లో పట్టణ,నగర ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రి వర్షాల పరిస్థితిని సమీక్షించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంతో పాటు ఇంజి నీరింగ్, పారి శుధ్య సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూడా లని మున్సి పల్ కమిషనర్లకు సూచించారు. డ్రెయిన్లలో సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగిం చాలని, రోడ్లపై విరిగిపడే చెట్లను వెంటనే తొలగించేందుకు అవస రమైన యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. మున్సి పల్ కార్యా లయాల్లో ప్రత్యేక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసి ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించాలని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితి, ముంపు ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముంపు కాలనీల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సహా యక చర్యలు చేపడుతున్న అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.

# సిక్కోలుపై వర్షాల పంజా

● రూ.62.29 కోట్ల నష్టం.. రంగంలోకి ముమ్మర సహాయక చర్యలు

● 30 పునరావాస కేంద్రాల ఏర్పాటు.. బాధితులకు నిత్యావసరాల పంపిణీ



**శ్రీకాకుళంరణస్థలం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త :** గత మూడు రోజులుగా జిల్లాను వణికిస్తున్న భారీ వర్షాలకు తీవ్ర ఆస్తి నష్టం వాటిల్లింది. జిల్లా యంత్రాంగం విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం వర్షాల వల్ల మొత్తం రూ.62.29 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. ఇందులో రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ తదితర మౌలిక వసతులకు సంబంధించి రూ.53 .28 కోట్ల శాశ్వత నష్టం జరగగా, తాత్కాలిక పునరుద్ధరణ పనులకు రూ.9.01 కోట్లు అవసరమవుతాయని అధికారులు పేర్కొన్నారు. వర్షాల తీవ్రతకు జిల్లాలోని 20 మండలాల్లోని 136 గ్రామాలు ప్రభావితమవ్వగా, మొత్తం 10,751 మంది ప్రజలపై దీని ప్రభావం పడింది.దెబ్బతిన్న పంటలు, రోడ్లు.. కూలిన విద్యుత్ స్తంభాలు:భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా జిల్లా వ్యాప్తంగా 7,544 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 630.70 హెక్టార్లలో ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే 83 ఇళ్లు పాక్షికంగా లేదా పూర్తిగా దెబ్బతినగా, 2 పెద్ద పశువులు, 10 గొర్రెలు/మేకలు ప్రాణాలు కోల్పోయాయి. రహదారుల విషయానికొస్తే ఆర్ అండ్ బి పరిధిలో 238 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. 56 చోట్ల చెట్లు విరి గిపడగా, 8 ప్రాంతాల్లో రోడ్లపైకి వరద నీరు చేరి 9 చోట్ల రాకపోకలకు విఘాతం ఏర్పడింది. విద్యుత్ శాఖ పరిధిలో 280 విద్యుత్ స్తంభాలు, 34 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిని రూ.46.34 లక్షల నష్టం వాటిల్లింది. యుద్ధప్రాతిపదికన స్పందించిన జిల్లా యంత్రాంగం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ ఎఫ్ బృందాలను రంగంలోకి దించి సహాయక చర్యలు ముమ్మరం చేసింది. బాధితుల కోసం 30 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 320 మందికి ఆశ్రయం కల్పించారు. బాధితులకు 1,081 ఆహార ప్యాకెట్లు, 2,410 తాగునీటి ప్యాకెట్లను అందజేశారు. పెద్ద చెట్లను 4 గంటల్లో, చిన్న చెట్లను 2 గంటల్లో తొలగించి రహదారులను పునరుద్ధరించగా, సగటున 8 గంటల వ్యవధిలోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించగలిగారు.

**రైతాంగానికి మేలు చేసిన వర్షాలు:**

ఒకవైపు నష్టం వాటిల్లినప్పటికీ, ఈ వర్షాలు జిల్లాలోని సాగునీటి వనరులకు మరియు భూగర్భ జలమట్టానికి ప్రాణవాయువులా మారాయి. వర్షాలకు ముందు జిల్లాలోని 6,488 చిన్ననీటిపారుదల చెరువుల్లో నీటి నిల్వ కేవలం 17.5 శాతం మాత్రమే ఉండగా,ప్రస్తుతం అది 94 శాతానికి పెరిగింది. భూగర్భ జలమట్టం కూడా 7 .58 మీటర్ల నుంచి 5.93 మీటర్లకు పె రిగింది. దీనివల్ల జిల్లాలోని 1.69 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో వేసిన పంటలకు నీటి ఎద్దడి తీరింది. పంట దిగుబడి పెరగ డం తో పాటు రాబోయే రబీ సీజన్‌లో 95,0 00 హెక్టార్ల సాగుకు ఈనీరు ఎంతో దో హదపడుతుందని అధికారులు వెల్లడించారు.

**రణస్థలంలో తుఫాన్ పంజా :**

బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా తీవ్ర పంట నష్టం వాటిల్లింది. తుఫాన్ ప్రభావం వలన బుధవారం, గురువారం వీచిన ఈదురు గాలులకు వేలాది ఎకరాల్లో అరటి తోటలు, మొక్కజొన్న పంటలు దెబ్బ తిన్నాయి. కోత దశకు చేరిన అరటి, బొప్పాయి, మొక్కజొన్న తోటలు వేలాది ఎకరాల్లో నేలమట్టమయ్యాయి. జిల్లాలోని పలు తీర ప్రాంత మండలాలు, లోతట్టు ప్రాంతాలపై కూడా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపింది. విద్యుత్ స్తంభాలు, భారీ వృక్షాలు నేలకూలడంతో పలుచోట్ల రాకపోకలు, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపడుతుంది. రైతులు శ్రమించి సాగుచేసిన పంట కళ్లముందే నేలకొరగడంతో వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రణస్థలం మండలంలోని పలు గ్రామాల్లో అరటి గెలలు వేసే దశలో ఉన్న చెట్లు, కోతకు సిద్ధంగా ఉన్న మొక్కజొన్న పైర్లు ఈదురు గాలుల ధాటికి విరిగిపడ్డాయి. ఎకరానికి వేల రూపాయల పెట్టుబడి అప్పులు తెచ్చి సాగు చేస్తే చేతికొచ్చిన పంట చేతికందకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. తుఫాన్ ప్రభావంతో ధ్వంసమైన పంటలకు పెట్టుబడులు కూడా దక్కే పరిస్థితి లేకపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయామని ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎచ్చెర్ల

**ఎమ్మెల్యే ఎన్ఇఆర్ :**

తుఫాన్ నష్టంపై సమాచారం అందుకున్న వెంటనే ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు రణస్థలం, లావేరు, జి.సిగడాం మండలాల్లోని పలు గ్రామాల్లో పర్యటించారు. నేలకొరిగిన అరటి, బొప్పాయి తోటలతో పాటు మొక్కజొన్న పంట పొలాలను ఆయన క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. బాధిత రైతులతో ఆయన మాట్లాడి వారి సమస్యలను పంటల నష్ట తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. రైతులెవరూ అధైర్యపడవద్దని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఆయన ఇచ్చారు. తుఫాన్ వల్ల జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో క్షేత్ర స్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించి ప్రతి రైతుకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి రైతులకు త్వరితగతిన పరిహారం అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# భారీ వర్షాలతో పంటలకు నష్టం రాకుండా చూడండి

● అధికారులకు ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశం

**ఏలూరు, సెప్టెంబరు 24, (ప్రభాతవార్త);** భారీ వర్షాల నేపథ్యంలో కామవరపుకోట మండలంలోని కామవరపుకోట, పాతూరు, రావికంపాడు తదితర ప్రాంతాల్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గురువారం వరి పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, ఎరువుల లభ్యతపై ఆరా తీశారు. పంటలు బాగున్నాయని రైతులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. భారీ వర్షాలతో పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. పొలాల్లో నిలిచిన నీటిని త్వరగా బయటకు పంపేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు తగ్గిన వెంటనే ఈక్రాప్ ఆధారంగా పంటలను పరిశీలించి, రైతులకు సస్యరక్షణపై సాంకేతిక సలహాలు అందించాలని సూచించారు. సార్వా సీజన్‌లో వరి సాగు చేయని భూముల్లో మినుము, పెసర వంటి అపర పంటలను సాగు చేయాలని, విత్తనాలను 80 శాతం రాయితీపై అందిస్తామని తెలిపారు. రైతులు అధిక దిగుబడినిచ్చే వరి రకాలను సాగు చేయాలని సూచించారు. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరగడంతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని పేర్కొన్నారు.

# వర్షపు నీటి ప్రవాహాలతో రిజర్వాయర్లు, చెరువులు నింపాలి

● చెరువులు నింపేందుకు మొబైల్ లిఫ్ట్ లు. ● పడుతున్న వర్షాలతో భూగర్భజలాల రీఛార్జ్ ● రాష్ట్రంలో వర్షాలు, నీటి ప్రవాహాలపై ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబరు 24.ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు పరిధిలో ఉన్న వివిధ నీటి వనరుల్ని కూడా నింపాలని స్పష్టం చేశారు. రియల్‌టైమ్ గవర్నెన్స్ కేంద్రంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఏఐ ఆధారిత సాంకేతికత వినియోగం, డేటా అనలిటిక్స్, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే వ్యూహాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్ష ప్రభావంపై సీఎం చర్చించారు. తీవ్ర వాయుగుండం కారణంగా రాష్ట్రంలో గడచిన మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా భూగర్భ జలాలు కొంత మేర పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రకాశం బ్యారేజి సహా మున్నేరు సహా ఇతర క్యాచ్ మెంట్ ఏరియా నుంచి 11 వేల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు. ప్రాజెక్టుల దిగువన ఉన్న అన్ని నీటి వనరుల్లో వర్షపు నీటిని నిల్వ చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. అవసరమైన చోట మోటార్లను వాడి నీటిని లిఫ్ట్ చేయాలని స్పష్టం చేశారు. గోదావరి నుంచి వస్తున్న ప్రవాహాల ద్వారా 24 టీఎంసీల నీటిని ఏలేరు రిజర్వాయర్ నింపాలని స్పష్టం చేశారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి వరకూ నీటి వనరుల్లోకి నీటిని పంపాలన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో వర్షాలు అధికంగా నమోదు అయ్యాయని అధికారులు వివరించారు. ముఖ్యంగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, కాకినాడ, ఉభయగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ సహా వివిధ జిల్లాల్లో తీవ్ర వర్ష ప్రభావం కనిపించిందని తెలిపారు.

**గోదావరి, కృష్ణా, నాగావళి, వంశధార బేసిన్లపై ప్రత్యేక దృష్టి.**

ప్రస్తుతం కొనసాగుతున్న వర్షాలు, గాలుల తీవ్రత, నదులు-వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాలు, రిజర్వాయర్లలోకి చేరుతున్న వరద నీరు, రాబోయే రోజుల్లో అంచనా వేసిన వర్షపాతంపై ముఖ్యమంత్రి సమీక్షించారు. తాజా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల ప్రభావంతో గోదావరి బేసిన్‌లోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరుతుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఏలేరు రిజర్వాయర్‌కు 21,200-26,500 క్యూసెక్కుల మేర, తాండవకు 6,000-7,500 క్యూసెక్కులు, మేఘాద్రిగడ్డకు 2,400-3,000 క్యూసెక్కులు, పంపాకు 3,100-3,875 క్యూసెక్కులు వరకు ఇన్‌ఫ్లో వస్తుందని అంచనా వేస్తున్నారు. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. నాగావళి-వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరగనున్నాయని వివరిచారు. గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 25 ఉదయం నాటికి వార్నింగ్ లెవల్-1 చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. భద్రాచలం వద్ద సెప్టెంబర్ 26 మధ్యాహ్నానికి వార్నింగ్ లెవల్-1, అదే రోజు రాత్రికి వార్నింగ్ లెవల్-2 దాటే అవకాశం ఉందని తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద సెప్టెంబర్ 27 ఉదయం వార్నింగ్ లెవల్-1, సాయంత్రం వార్నింగ్ లెవల్-2 దాటే అవకాశం ఉందని అంచనా వేశారు. శబరి నదిపై కుంటా వద్ద సెప్టెంబర్ 26 ఉదయానికి వార్నింగ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

**ప్రకృతి వ్యవసాయం చేయాలి...**

ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులను మార్చడం సాధ్యం కాకపోయినా.. వాటి ప్రభావాన్ని తగ్గించేలా అంతర్గత పరిస్థితులను మార్చుకో వచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. భూసారాన్ని పెంచడం, సాయిల్ టెస్టింగ్ ఆధారంగా ప్రత్యామ్నాయ పంటలను సూచించడం, బయోచార్, ప్రకృతి వ్యవసాయం వంటి విధానాల ద్వారా ఎల్‌నినో ప్రభావాన్ని కొంతమేర తగ్గించవచ్చని తెలిపారు. ఈ విధానాన్ని రాష్ట్రంలో పైలట్‌గా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి వ్యవసాయ రంగానికి అవసరమైన సూచనలు అందించేలా సాంకేతికతను వినియోగించుకోవాలని సీఎం సూచించారు. భూగర్భజలాలు సహా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలపైనా అమెరికాలోని పృథ్వీ అనే యువకుడు రూపొందించిన యాప్ లను సీఎం పరిశీలించారు. వివిధ శాఖల నుంచి సేకరించిన డేటా సెట్లను సమన్వయం చేసుకుంటూ నాసా ఉపగ్రహ చిత్రాలను అనుసంధానం చేస్తూ ఈ యాప్ ను రూపొందించిన పృథ్వీని సీఎం అభినందించారు.

# వర్షాలు తగ్గే వరకు అప్రమత్తంగా వ్యవహరించండి

● లోతట్టు ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలి

● వరద ముప్పు ఉన్న ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

● రోడ్లపై కూలిన చెట్లను తక్షణం తొలగించి రాకపోకలు పునరుద్ధరించండి

● ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విజయవాడ,సెప్టెంబరు 24,ప్రభాతవార్తప్రతినిధి:** తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా కాకినాడ జిల్లావ్యాప్తంగా అత్యంత భారీ వర్షాలు కురుస్తుండడంతో యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వరద ముంపు ఉన్న ప్రాంతాల ప్రజల్ని అవసరం అయితే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆయన తన మజిలీ కార్యాలయం నుంచి గురువారం పంచాయతీరాజ్. ఇతర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశం నుంచే కాకినాడ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్‌తో ఫోన్ ద్వారా సమీక్షించారు. రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటి మట్టాలు, విద్యుత్ సరఫరా, మంచినీటి వ్యవస్థ, పంట నష్టం, మత్స్యకారుల భద్రత తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడచిన రెండు రోజుల్లో జిల్లావ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, 15 ప్రాంతాల్లో రోడ్లపై చెట్లు కూలగా అగ్నిమాపక సిబ్బంది సహకారంతో తక్షణం తొలగించామని, ప్రాథమిక అంచనాల మేరకు జిల్లావ్యాప్తంగా 1,885 హెక్టార్లలో పంట దెబ్బతిందని కాకినాడ కలెక్టర్ హారేందర ప్రసాద్ డీసీఎం పవన్ కళ్యాణ్‌కి వివరించారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి శాఖల వారీగా పరిస్థితిని 24 గంటలు సమీక్షిస్తున్నట్టు, ప్రస్తుతం పరిస్థితి పూర్తి అదుపులో ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ వరద ముంపు, సహాయక చర్యలు, తీసుకోవాల్సి న జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంకా భారీ వర్షాలు కురుస్తుండడంతోపాటు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉన్న హెచ్చరికలు ఉండడం వల్ల లోతట్టు ప్రాంతాలు, ముంపు పొంచి ఉన్న గ్రామాలు, కాలనీలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణకు అంతరాయం లేకుండా లోతట్టు ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా పంపుల వినియోగించి ఎప్పటికప్పుడు డీ వాటరింగ్ చేయాలని, ఈదురు గాలుల కారణంగా రహదారులపై కూలిన చెట్లను తక్షణం తొలగించి రాకపోకలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, తాగునీరు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా పరిధిలోనే ఏలేరు, తాండవ, పంపా, సుబ్బారెడ్డి సాగర్ జలాశయాల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైనప్పుడు దిగువ ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని చెప్పారు. వర్షాలు తగ్గిన వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టి పంట నష్టాన్ని అంచనా వేయాలని, ప్రభుత్వానికి నివేదిక పంపి, రైతులకి తక్షణం సహాయం అందేలా చూడాలని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్న నేపథ్యంలో ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితిని ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు అమలు చేయాలన్నారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో సుద్దగడ్డ వాగు ముంపు ప్రాంతాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు

● తక్షణమే పునరుద్ధరణ చర్యలు: మంత్రి బిపి జనార్దన్‌రెడ్డి



**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 613 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బి రహదారులు దెబ్బతిన్నాయని మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి వెల్లడించారు. అత్యధి కంగా శ్రీకాకుళం జిల్లాలో 356 కిలోమీటర్ల రో డ్లు దెబ్బతిన్నట్లు మంత్రి తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకి నాడ, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రహదారులకు అ ధిక నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నా లుగు చోట్ల భారీ కోతలు ఏర్పడి రహదారులు కొట్టుకుపోగా, 78 చోట్ల సిడి వర్క్స్ దెబ్బ తిన్నాయని, 37 చోట్ల పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు వివరించారు. 11 చోట్ల రహదారులపై పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించామన్నారు. 23 చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడితే 14 చోట్ల క్లియర్ చేశా మని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల తాత్కా లిక పునరుద్ధరణకు రూ.26.95 కోట్లు, శాశ్వత పునరుద్ధరణకు రూ.224.73 కోట్లు అవసరమ వుతాయని, మొత్తంగా రూ.251.68 కోట్ల వ్య యం అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశా రు. రాష్ట్రవ్యాప్తంగా 78 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించా మని, 614 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని మంత్రి తెలిపారు. రోడ్లపై పడే చెట్లు, మట్టి, కొండచరియలను తొలగించేందుకు 550 జెసిబిలు, 596 పవర్ సాస్‌ను సిద్ధంగా ఉం చామని, అత్యవసర సహాయక చర్యలకు సిబ్బం ది, అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు మంత్రి జనార్దన్‌రెడ్డి వివరించారు. వా యుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతె రిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఆ ప్రభావం రహదారులపై పడుతున్నందున ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి ఆదేశించారు.

# వరద నియంత్రణ చర్యలు చేపట్టాలి

● జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**విజయవాడ, సెప్టెంబరు 24 ప్రభాతవార్త ప్రతినిధి:** భారీ వర్షాలు దృష్ట్యా వరద నియంత్రణ చర్యల్లో అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. గురువారం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు, వరద పరిస్థితులపై సమీక్షించారు. వాతావరణ శాఖ నుంచి ముందస్తు సమాచారం తీసుకుంటూ రిజర్వాయర్లు, నదులు, వాగుల్లోకి వచ్చే నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని సూచించారు. వవాతావరణ శాఖ నుంచి అందే ముందస్తు సమాచారాన్ని ఎప్పటికప్పుడు తీసుకుంటూ, దానికి అనుగుణంగా వరద నియంత్రణ చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల సూచించారు. రిజర్వాయర్లు, నదులు, వాగుల్లోకి వచ్చే నీటి ప్రవాహాలను నిరంతరం అంచనా వేస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. చెరువులు నింపడంతో పాటు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వరద పరిస్థితులను నిరంతరం అంచనా వేస్తూ ప్రజలకు అవసరమైన సహాయం వెంటనే అందించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్, కడా కమిషనర్ ప్రశాంతి, ఇరిగేషన్ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఇఎన్‌సి నరసింహామూర్తి, చీఫ్ ఇంజనీర్లు, సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

● పరిస్థితిపై జిల్లా కలెక్టర్‌తో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:** తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత రెండు రోజులుగా అత్యంత భారీ వర్షాలు కురుస్తుండడంతో యంత్రాంగం మరో రెండు రోజుల పాటు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అదికారులను ఆదేశించారు. వర్షాలు పూర్తిగా తగ్గ ముఖం పట్టే వరకు లోతట్టు ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వరద ముంపు ఉన్న ప్రాంతాల ప్రజల్ని అవసరం అయితే సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో కాకినాడ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై కలెక్టర్ హరేందర్ ప్రసాద్‌తో పవన్

**ఫోన్ ద్వారా సమీక్షించారు.**

రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా వర్షాలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, జలాశయాల్లో నీటిమట్టాలు, విద్యుత్ సరఫరా, తాగునీటి వ్యవస్థ, పంట నష్టం, మత్స్యకారుల భద్రత తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గడచిన రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా సగటున 117.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, 15 ప్రాంతాల్లో రోడ్లపై చెట్లు కూలగా అగ్నిమాపక సిబ్బంది సహకారంతో తక్షణం తొలగించామని, ప్రాథమిక అంచనాల మేరకు జిల్లావ్యాప్తంగా 1,885 హెక్టార్లలో పంట దెబ్బ తిందని కాకినాడ కలెక్టర్ హరేందర్ ప్రసాద్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి వివరించారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి శాఖల వారీగా పరిస్థితిని 24 గంటలు సమీక్షిస్తున్నట్టు, ప్రస్తుతం పరిస్థితి పూర్తి అదుపులో ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ వరద ముంపు, సహాయక చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. జిల్లావ్యాప్తంగా ఇంకా భారీ వర్షాలు కురుస్తుండడం తోపాటు ఆకస్మిక వరద ముప్పు పొంచి ఉన్న హెచ్చరికలు ఉండడం వల్ల లోతట్టు ప్రాంతాలు, ముంపు పొంచి ఉన్న గ్రామాలు, కాలనీలను నిరంతరం పర్యవేక్షించాలని, అవ సరం ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని ఉప ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. పారిశుధ్య నిర్వహణకు అంతరా యం లేకుండా లోతట్టు ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా పంపుల వినియోగించి ఎప్పటికప్పుడు డీవాటరింగ్ చేయాలని, ఈదురు గాలుల కారణంగా రహదారులపై కూలిన చెట్లను తక్షణం తొలగించి రాకపోకలకు ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించాలని తెలిపారు. విద్యుత్ సరఫరా, తాగునీరు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా పరిధి లోని ఏలేరు, తాండవ, పంపా, సుబ్బారెడ్డి సాగర్ జలాశయాల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైనప్పుడు దిగువ ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాల నన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే క్షేత్ర స్థాయిలో పరిశీలన చేపట్టి పంట నష్టాన్ని అంచనా వేయాలని, ప్రభుత్వానికి నివేదిక పంపి, రైతులకి తక్షణం సహాయం అందేలా చూడాలని సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్న నేపథ్యంలో ఉప్పాడ తీర ప్రాంతంలో పరిస్థితిని ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా హెచ్చరికలు అమలు చేయాలన్నారు. పిఠాపురం నియోజకవర్గం పరిధిలో సుద్దగడ్డ వాగు ముంపు ప్రాంతాల్లో పరిస్థితులపై ఎప్పటికప్పుడు నివేదిక పంపాలని ఉప ముఖ్యమంత్రి కోరారు. పరిస్థితి సాధారణ స్థితికి వచ్చే వరకు జిల్లా యంత్రాంగం ప్రతి క్షణం అప్రమత్తంగా

# తుఫాను విలియా తాండవం

**బలిజిపేట సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:** బలిజిపేట మండలం అన్ని గ్రామాలు గత మూడు రోజు లుగా కురుస్తున్న భారీ వర్షాల వలన మండ లానికి అపార నష్టం వాటిలినట్టుగా అధికారి అంతరంగం తెలిపింది పొంగుతున్న వాగులు, వంకలు నదీ జలపాతాలు ఉధృతంగా మారాయి పంట పొలాలు పూర్తిగా నీటిమట్టం అయ్యా యి విద్యుత్ స్తంభాలు విరిగిపడి క్రింద పడిపోయాయి విద్యుత్ అంతరాయం రెండు రోజుల నుంచి కలిగింది రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది అంధకారంలో గ్రామము ఉండడం గమనార్హం రైతులు లబోదిబోమంటున్నారు చెరువులు ఎక్కడకక్కడ గండి కొట్టడంతో చెరు వులు పొంగి చాపలు కొటుకుపోయాయని మత్స్యకారులు లబోదిబోమంటున్నారు ముఖ్యంగా పెద్ద పింకీ గ్రామంలో నిర్వహించిన మ్యాజిక్ డ్రైన్ కాస్త నీరు నింపే డ్రైన్‌గా తయారు చేశా రు అధికారులు దీనికి ఎవరు బాధ్యులు తెలియ ట్లేదు అధికారులు నిరక్ష ్యమ్లే దీనికి కారణం అంటున్న ప్రజలు పెద్దంపేట రోడ్డుకి అడ్డంగా చె ట్లు నేలకు వరగడంతో స్థానిక ఎస్సై కే రాజేష్ స్వయంగా లైన్ క్లియరెన్స్ చేశారు పెదపిం కలో బోరాడ రవి మాస్టర్ ఆధ్వర్యంలో సు మారు 400 మందికి మధ్యాహ్నం భోజనం అందించారు స్థానిక వేణు నాయుడు గ్రామం లో ఇండ్లలో నీరు చేరుపోయిన కుటుంబాలకు తన వంతు సహాయర్థమే సరుకులు ఏర్పాటు చేశారు మండల అధికారులు గ్రామ అధికారులు విపత్తును ఎదుర్కొనే విధంగా సహాయ చర్యలు చేపడుతున్నారు కూడా మండలానికి చేరుకున్నాయి అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్‌కి తెలియపరచాలని

# మీ కూరల్లో పోషకాలు ఉన్నాయా?



చాలా మంది ఆహారంలో ఏం తింటున్నా మనే దానిపైన చేపేంత శ్రద్ధ.. వాటిని ఎలా వండుతున్నారనే దానిపై పెట్టరు. ఇదే చాలా ముఖ్యం. అందుకోసం కొన్ని జాగ్రత్తలు తెలుసుకుందాం..

సమయాభావంతోనో, పని వెసులుబాటు కోసమో కూరగాయలూ, పండ్లను ముందే ముక్కలుగా కోసి పెట్టుకుంటారు కొందరు. కానీ అది మంచి విధానం కాదంటారు నిపుణులు. పండ్లూ, కూరగాయల్ని కోసం ఉంచడంవల్ల. సమయం గడిచేకొద్దీ వాటిల్లోని విటమిన్లూ, ఖనిజ లవణాల విలువ తగ్గడం మొదలవుతుంది. ఫ్రోజెన్ వెజిటబుల్స్‌ని అమ్మే సంస్థలు వాటిలోని పోషకాలు పోకుండా కొన్ని చర్యలు చేపట్టినా.. వండే ముందు కోసిన వాటి లోనే పోషకాలు ఎక్కువ. కూరగాయల ముక్కలు రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వీటిలో పోషకాల తరుగుదలతో పాటు పరిశుభ్రతా సమస్యగా ఉంటుందం టారు. అందుకని తాజా పండ్లూ, కూరగాయల్ని నేరుగా కొన్ని శుభ్రపరిచి తినడం, వండుకోవడం ముఖ్యం. ఇలా చేయడంవల్ల వాటిపైన ఉండే హానికర బ్యాక్టీరియా, రసాయనాలు పోవడమే కాదు, పోషకాల్నీ పూర్తిస్థాయిలో పొందొచ్చు. నిల్వ ఉండే పండ్లూ అందుబాటులో ఉన్నాయి. క్యాన్‌లో ఉంచే పైనాపిల్, స్ట్రాబెర్రీలు అలాంటివే. అయితే నిల్వ ఉండేందుకు వీటిలో హెచ్చుస్థాయిలో పంచదార, ఉప్పు కలుపుతారు. ఇవి ఆయా పదార్థాల పోషక విలువల్ని తగ్గిస్తాయి. వంట చేయడమంటే సమయాన్ని ఆదాచేయడం కాదు,మన ఆరోగ్యాన్ని పెంచుకోవడానికి పోషకాల్ని అందించడం. వండే విధానాన్నిబట్టీ పోషకాలు ఉండటం, తగ్గటం జరుగుతుంది. పదార్థాల్ని ఉడికించాక వాటినుంచి నీటిని వేరుచేస్తే ఆ నీటితోపాటు పోషకాలూ పోతాయి. కూరగాయల్ని ఆవిరి విధానంలో ఉడికిస్తే.. పోషకాలు తగ్గకుండా ఉంటాయి. కూరగాయల్ని పెద్ద ముక్కలుగా కోసి వండినప్పుడు వాటిలో పోషకాలు తగ్గే ముప్పు తక్కువ. చిన్నవిగా కనిపించినా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంలో ఇవన్నీ చాలా ముఖ్యమైన అంశాలు. ▫

# రోజూ మస్కారా వాడాల్సొస్తే ?



**కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు నిపుణులు. ఒకవేళ వాడాల్సివస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.**

కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా ఒతుగ్గా, అందంగా కనిపిస్తాయి. ఫార్మాల్డిహైడ్, సింథటిక్.. వంటి రసాయానాలు/ పదార్థాలు ఉపయోగించి తయారు చేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు. సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే ఆరు నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి. వాటి గడువు తేదీ ఎప్పటి వరకు ఉంది. వంటి విషయాలను ఒకటికి రెండుసార్లు పరిశీలించాల్సి ఉంటుంది. కనురెప్పలు ఒత్తుగా పెరగాలన్నా, మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియామాల్లోనూ పలు మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో 'డి', 'ఇ' విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు.. వంటివి ఎక్కువగా తీసుకోవాలి. మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం బయట దొరుకు తున్నాయి. వాటిలో నాణ్యమైనది ఎంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు. కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్న ప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించ ుకోవడం మర్చిపోవద్దు. అలాగే మస్కారా బ్రష్‌లను కూడా వాడిని ప్రతిసారీ శుభ్రం చేయాల్సిందే! ఇదేం పెద్ద పని కాదు. సింపుల్‌గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. ▫

# మానసిక భద్రత అవసరం ..



**ఉదయాన్నే పిల్లల్ని స్కూలుకి సమయానికి పంపడంలో బిజీ. సాయంత్రం పనులు, వాళ్ల హోమ్‌వర్క్‌లతో హడావుడి. వాళ్ల చుట్టూనే తిరగుతున్నట్లు అనిపిస్తుంది. వాళ్లతో నిజంగానే గడుపుతున్నామా అంటే చెప్పడం కష్టమే. ఆ భావన వాళ్లకి కలగొద్దంటే.. వీటి గురించి కనుక్కోండి.**

చాలామంది తల్లిదండ్రులు అడిగే ప్రశ్నే. దానికి అవతలి నుంచి 'బాగానే ఉంది' అన్న సమాధానం రాగానే ఊరుకుంటాం అవునా? పిల్లల్ని బాగా అర్థం చేసుకోవాలంటే అంతటితో ఆగొద్దు. అదనపు ప్రశ్నలు వేయాలి. సంభాషణ కొనసాగించాలి. అప్పుడే పిల్లలకి పంచుకోవడం అలవాటు అవుతుంది. ఏదైనా ధైర్యంగా చెప్పడానికీ ముందుకొస్తారు. ఎంత చిన్న ప్రశ్నో! కానీ పిల్లలకు సానుకూలతలు చూడటం అలవాటు చేసినవారు అవుతారు. 'టీచర్ మెచ్చుకున్నారు' అనగానే 'వావ్' అని బదుల్విండి. చిన్న చినన విజయాలను ఆస్వాదించడం నేర్పినవారు అవుతారు. ఆనందకర సంఘటనలను పంచుకునేలా ప్రోత్సహించడం ద్వారా ఆశావాద దృక్పథం అలవడుతుంది. మంచి విషయాలను గమనించడం మొదలు పెడతారు. ఇది వాళ్లలో ఆత్మవిశ్వాసాన్నీ పెంచుతుంది. ఏ వయసుకి ఆ కష్టాలు. కాబట్టి, స్కూల్లో నచ్చని రోజులూ, సంఘటనలూ మామూలే. అందుకే దాన్నీ కనుక్కోవాలి. ఫ్రెండ్‌తో గిల్లికజ్జాలు, చదువు ఒత్తిడి, పాఠం అర్థం కాకపోవడం.. ఇలా వాళ్లని ఇబ్బంది పెట్టేవీ చాలానే. మీరలా అడుగుతూ ఉండండి. చెప్పే క్రమంలో మానసిక భరోసా పొందుతారు. లోలోపలే బాధ పడుతూ ఉండిపోక వాళ్ల అభద్రతనూ బాధల్నీ మీతో పంచుకుంటారు. పాఠం, నైపుణ్యం, క్రాఫ్ట్, జోక్.. బయటికి వచ్చేవి చాలానే. రోజూ అడుగుతూ ఉండండి. తెలుసుకోవలనే కోరిక, ఆత్మ విశ్వాసమే కాదు... వాళ్లలో నేర్చుకోవడంపై ఇష్టమూ పెరుగుతుంది. ఈ ప్రశ్నలో దయ, సహాను భూతి పిల్లలను పెంచుతుంది. వాళ్లకి సాయపడతారు. టీమ్ వర్క్ ను నేర్చుకుంటారు. అంతేనా, సాయం అవసరమైతే అడగాలి, సందేహించొద్దు అన్నదీ తెలుస్తుంది. మీర తారు కానీ ఇవి పిల్లలకు మానసిక భద్రతను ఇస్తాయి. తమకు ప్రాధాన్యముందని భావిస్తు_న్నారు. ఆలోచనలు, అనుభవాలు అన్నీ పంచు కుంటారు. సురక్షితంగా ఫీలవుతారు. పిల్లలకు కావాల్సింది సలహాలు కాదు. తాము చెప్పేది వినేవాళ్లు. అందుకే అడగండి, వినండి. మీ పిల్లలు సంతోషంగా, ఆత్మవిశ్వాసంతో ఎదగడం గమనిస్తారు. ▫

## లక్ష్మీదేవి ఆరాధన



జీవితంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు అతి దుర్భరమైనవిగా అనిపిస్తూ ఉంటాయి. సమస్యలు .. ఆపదలు .. అనారోగ్యాలు పలకరించినప్పుడు, ఆర్థిక పరమైన స్థోమత బాగుంటే మిగతా వాటిని ఎదుర్కొనే ధైర్యం ఉంటుంది. ఆర్థిక పరమైన బలం లేనప్పుడు మనిషి మరింత బలహీనుడిగా మారి పోతాడు. అందుకే ఆర్థికపరమైన సామర్థం కోసం ఎవరికివారు తమవంతు కష్టపడుతుంటారు. ఆర్థిక పరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలంటే లక్ష్మీ ్మదేవి అనుగ్రహం వుండాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. అమ్మవారి అనుగ్రహం కలగాలంటే ఆ తల్లికి ప్రీతి కలిగేలా ఆరాధించాలి. శుక్రవారం అనేది అమ్మవారికి ప్రీతికరమైన రోజు అనే విషయం తెలిసిందే. ఆ రోజున అమ్మవారిని పంచామృతా లతో అభిషేకించి .. గులాబీలతో అర్చించి, ఆ తల్లికి ఇష్టమైన పాయసాన్ని నైవేద్యంగా సమర్పించవలసి ఉంటుంది. ఈ విధంగా చేయడం వలన ఆర్థిక పరమైన సమస్యలు తొలగిపోయి, సంపదలు చేకూరతాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి.

## మిలన్ రిండ్ కర్రీ



పుచ్చకాయ ముక్కలు: ఎరుపు రంగు భాగం తీసేసినవి అయిదారుపచ్చిమిరపకాయలు: నాలుగుఆవాలు: టీ స్పూన్మినప్పప్పు, పచ్చి శనగపప్పు, జీలకర్ర: అర టీ స్పూన్ చొప్పున నూనె: టేబుల్ స్పూన్పసుపు : పావు స్పూను ఆవపిండి: ఒక టీ స్పూన్ కొత్తిమీర: నాలుగు రెబ్బలుఉప్పు: తగినంత

తయారీ :ముందుగా పుచ్చకాయను ముక్కలుగా తరిగి ఎరుపు రంగు తీసేయాలి, ఆ తర్వాత పైన ఉండే ఆకుపచ్చ రంగు భాగాన్ని కూడా చాకుతో తీసేసి తెలుపు రంగులో ఉండే ముక్కల్ని బాగా తురుముకోవాలి. గ్రేటర్‌లో పెద్ద రంధ్రాలు ఉండే భాగాన్ని అందుకోసం ఎంచుకోవాలి. ఇప్పుడు పొయ్యి మీద మూకుడు పెట్టి నూనె వేసి, అందులో ఆవాలు, జీలకర్ర వేసి చిటపటలాడ నివ్వాలి. మిన పప్పు, పచ్చి శనగపప్పు, పచ్చి మిరపకాయలు కూడా జోడించి బాగా వేగనివ్వాలి. తర్వాత ఈ పుచ్చకాయ తురుమును వేసి తగినంత ఉప్పు, పసుపు కూడా వేసుకోవాలి. అందులో నీరు అంతా పోయేదాకా వేగనివ్వాలి. చిన్న గిన్నెలో ఆవపిండిని నీళ్లతో జారుడుగా కలిపి కూర పూర్తయ్యే ముందు వేసి బాగా కలుపుకోవాలి. ఆవ రుచి ఇష్టం లేని వాళ్లు దీన్ని వదిలేయవచ్చు. చివర్లో కొత్తిమీర వేసి దించుకుంటే పుచ్చకాయ చెక్కు కూర సిద్ధమైనట్టే! ▫

# మొక్కలకు సాయపడదాం !

తోట, బాల్కనీలో మొక్కలు ఆరోగ్యంగా పెరగడానికి ఎరువులెలా వేస్తామో, అవి సవ్యంగా ఎదిగేలా చేయడానికి సాయాన్నీ ఇవ్వాలి. ఇందుకోసం మార్కెట్‌లో పలురకాల 'గార్డెన్ స్టేక్స్' లభ్యమవుతున్నాయి.

**రింగ్ ఏర్పాటుతో..** ఇనుము లేదా ప్లాస్టిక్ తో తయారయ్యే ఈ స్టేక్స్ పొడవుగా ఉండి చివరలో రింగ్ ఉంటుంది. అవుట్‌డోర్ క్రోటన్స్, లిల్లీజాతి మొక్కలు, ఇండోర్ స్నేక్ ప్లాంట్ వంటివి నిటారుగా పెరగడానికి ఇవి సాయపడతాయి. మొక్క చివర్లో పూసే పూల కంకులు, చిగుర్లను స్టేక్‌కు చివర ఉన్న రింగ్‌లో సర్దితే పక్కకు వాలవు. అవసరమైనప్పుడు దీని పొడవును పెంచు కోవచ్చు కూడా. అలా మొక్క ఎదిగేకొద్దీ ఇది సాయపడు తుంది. అలాగే తీగజాతి పూలమొక్కలు తొట్టె నుంచి ఒకే ఎత్తులో పెరిగేలా చేయడానికి కంచెలా ఉండే స్టాండులు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. దీంతో పూలతోపాటు మొక్క దీని లోపలే పెరుగుతూ చూడముచ్చటగా ఉంటుంది. ఇదేరకమైన స్టేక్స్‌ను టొమాటో మొక్కను పెంచుతున్న తొట్టెకూ అమర్చొచ్చు.

**ఇండోర్‌లో...** మనీప్లాంట్ వంటి ఇండోర్ మొక్కలకు ఆసరా ఇవ్వడానికి ఇనుము, ప్లాస్టిక్ లేదా వెదురుతో తయారయ్యే స్టేక్స్ వస్తున్నాయి. గుండ్రని, జిగ్‌జాగ్, తేనెపట్టు తదితర డిజైన్లలో ఉంటాయివి. ఈటిని తొట్టెలో గుచ్చి మొక్క తీగలను అనుసంధానం చేస్తే చాలు. మొక్క అందంగా అల్లుకుంటూ పెరుగుతుంది. దాని ఎదుగుదలా సరైన రీతిలో సాగుతుంది. అలాగే పెద్ద పెద్ద ఆకులున్న క్రోటన్ మొక్కకు కాండాలవద్ద గుండ్రని రింగ్‌లాంటిది అమర్చొచ్చు. దీనివల్ల ఆకులన్నీ దగ్గరగా ఉండి చక్కగా పెరుగుతాయి. ఇండోర్‌ప్లాంట్స్‌లో తీగజాతి మొక్కలను గోడపై అందంగా పెంచడానికి బ్రాస్ చెయిన్ దొరుకుతోంది. గది గోడలకు పైనుంచి ఈ గొలుసును వేలాడదీసి, దీనికి మొక్కను అటాచ్ చేస్తే చాలు. ఇంట్లో కావాల్సినచోట మొక్క అందంగా పాకుతుంది. వీటితోపాటు మెటల్ ప్లాంట్ ట్రెల్లీస్ ఇప్పుడు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. గులాబీ, మల్లె, మనీప్లాంట్, టొమాటో వంటి మొక్కలన్నింటికీ, వీటిని

# 'సిగ్మా'లో డిఫరెంట్ క్యారెక్టర్ చేశా : ఫారియా అబ్దుల్లా



**సిగ్మా జర్నీ గురించి?**
సిగ్మా నా ఫస్ట్ తమిళ్ సినిమా. లైకా లాంటి పెద్ద ప్రొడ్యూసర్స్ బ్యానర్‌లో అవకాశం రావడం చాలా హ్యాపీగా ఉంది. ఇది మంచి యాక్షన్‌అడ్వెంచర్ హీస్ట్ కామెడీ ఎంటర్టైనర్. మంచి టెక్నీషియన్స్, నటీనటులు ఈ సినిమాకి పనిచేశారు.
ఇందులో నా క్యారెక్టర్ రేడియో జాకీ. ఈ సినిమాలో నాకు మంచి ఎమోషన్స్ చూపించే అవకాశం దొరికింది. ఈ సినిమాలో అన్ని రకాల ఎమోషన్స్ ప్రజెంట్ చేశాను. ఫ్యామిలీతో కలిసి మీరు సినిమా చూడొచ్చు.

**మత్తు వదలరా నుంచి మీరు కాస్త యాక్షన్ వైపు ఆసక్తి చూపిస్తున్నారు అనిపిస్తుంది?**
యాక్షన్ నా పర్సనాలిటీకి కూడా నప్పుతుంది. నాకు అన్ని రకాల సినిమాలు చేయాలనుంది. యాక్షన్ సినిమాలు చేయడం కూడా ఇష్టపడతాను.

**సందీప్ కిషన్‌తో మీ కెమిస్ట్రీ ఎలా ఉంటుంది?**
సందీప్ గారు నాకు ఎప్పటినుంచో తెలుసు. మా ఇద్దరం కలిసి ఒక సినిమా చేయాలని ఎప్పటినుంచో అనుకున్నాము. ఫైనల్‌గా సిగ్మాతో కుదిరింది. ఇందులో మా క్యారెక్టర్స్ లో చాలా కొత్తదనం వుంటుంది.

**జేసన్ కథ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**
జేసన్ జూమ్ కాల్‌లో కథ చెప్పారు. కథ మొత్తం విన్న తర్వాత ఆయన ఏజ్ ఎంత అని అడిగాను. 24 ఏళ్లు అని చెప్పారు. నాకు చాలా ఇన్‌స్పైరింగ్‌గా అనిపించింది. తను విజయ్ అబ్బాయి. తనకు డైరెక్షన్ మీద మంచి కమాండ్ ఉంది. తొలి సినిమా అయినప్పటికీ ఎంతో క్లారిటీ ఉన్న విజన్‌తో తీశారు. తన సెట్‌ను హ్యాండిల్ చేసిన విధానం చాలా కూల్‌గా ఉంటుంది.

**ఈ ట్రైలర్ రాజమౌళి రిలీజ్ చేశారు కదా.. ఆయన ఎలాంటి ఫీడ్‌బ్యాక్ ఇచ్చారు?**
ఒక మంచి కమర్షియల్ ఎంటర్టైనర్‌లా ఉంది అని చెప్పారు. ఈ సినిమా చేస్తున్నప్పుడు మీరందరూ చాలా ఫన్నీ ఎక్స్‌పీరియన్స్ చేసుంటారని అన్నారు. నిజంగానే మేము చాలా ఎంజాయ్ చేస్తూ చేశాం. నాకు సిగ్మా 2 కూడా చేయాలని ఉంది.

**తమిళ్‌కి వెళ్లారు కదా.. అక్కడి పరిశ్రమకు, ఇక్కడి పరిశ్రమకు ఏదైనా తేడా గమనించారా?**
పరిశ్రమ ఒకలాగే ఉంది. కాకపోతే ఆహారపు అలవాట్లు కొంచెం భిన్నంగా ఉన్నాయి. సిగ్మా లాంటి మంచి ప్రాజెక్ట్‌తో తమిళ్‌లో పరిచయం కావడం హ్యాపీగా ఉంది.

**తమన్ మ్యూజిక్ గురించి?**
తమన్ బీజీఎం నెక్స్ట్ లెవెల్‌లో ఉంటుంది. ఆయన సిగ్నేచర్ మీకు కనిపిస్తుంది. ఇందులో చివర్లో సిగ్మా స్టైల్ పాట ఉంది. ఆ పాటను చాలా ఎంజాయ్ చేస్తూ చేశాను. పాటలు రీచ్ అవ్వడం నాకు అడ్వాంటేజ్‌గా అయింది.

**దర్శకత్వం చేసే ఆలోచన వుంది?**
నాకు దర్శకత్వం పై ఆసక్తి ఉంది. కొన్ని కథలు రాస్తున్నాను. కాకపోతే దానికి ఇంకా సమయం వుంది. నేను దర్శకత్వం చేస్తే సినిమాలో నేను నటిస్తాను.

**తమిళ్‌లో కొత్త ఆఫర్స్ వచ్చాయా?**
కొన్ని కథలు విన్నాను. సిగ్మా రిలీజ్ అయిన తర్వాత వాటి గురించి ఒక నిర్ణయం తీసుకుంటాను.

## తెర

# 'మండాడి' టీంను అభినందించిన కమల్ హాసన్..



ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ బ్యానర్ మీద సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన "మండాడ్డి చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. ఎల్రెడ్ కుమార్ నిర్మించిన ఈ మూవీలో సూరి, సుహాస్, మహిమా నంబియార్, సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ తదితరులు కీలక పాత్రలను పోషించారు. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ఎల్ఎల్‌పి సెప్టెంబర్ 10న రిలీజ్ చేశారు. ఆల్రెడీ వంద కోట్ల క్లబ్బులో చేరిన 'మండాడి' వరల్డ్ వైడ్‌గా ఇంకా దూసుకుపోతోంది. 'మండాడి' బ్లాక్ బస్టర్ అయిన సందర్భంగా ఇప్పటికే రజినీకాంత్ టీంకి అభినందనలు తెలియజేశారు. ఇక తాజాగా లోక నాయకుడు కమల్ హాసన్ 'మండాడి' టీంని అభినందించారు. ప్రత్యేకంగా టీంని కలిసి ప్రతీ ఒక్కరితో మాట్లాడి 'మండాడి' గురించి గొప్పగా ప్రశంసించారు. దర్శక, నిర్మాతలతో పాటుగా సూరి, సుహాస్, రవీంద్ర విజయ్ అందరినీ కమల్ హాసన్ ప్రత్యేకంగా కలిసి, అందరితో మాట్లాడి, బెస్ట్ విషెస్‌ను తెలియజేశారు. నా జీవితంలో మర్చిపోలేని ఓ ఘటన. ఈ రోజుని ఎప్పటికీ గుర్తుండిపోతుంది. మా "మండాడ్డి టీం మీద డా. కమల్ హాసన్ సర్ కురిపించిన ప్రేమ, ఆయన ఇచ్చిన ఆశీర్వాదం, చెప్పిన మాటలు మాకు ఎంతో ప్రత్యేకం. మాకు ఈ అవకాశం కల్పించిన మహేంద్రన్ అన్నకి, డిస్నీ బ్రదర్‌కి హృదయపూర్వక ధన్యవాదాల్లు అని సూరి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# 'లవ్ వార్' రణ్‌బీర్ కపూర్ ఫస్ట్ లుక్



సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'లవ్ వార్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ వంటి ముగ్గురు స్టార్ హీరో హీరోయిన్లు కలిసి నటిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనా లు ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబం ధించిన రణ్‌బీర్ కపూర్ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో రణ్‌బీర్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. సంజయ్ లీలా భన్సాలీ సినిమాల్లో కనిపించే గ్రాండ్ విజువల్స్, రిచ్‌నెస్ ఈ పోస్టర్‌లోనూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. రణ్‌బీర్ ఇప్పటివరకు కనిపించని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పోస్టర్‌కు జత చేసిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ కూడా విజువల్స్‌కు అద్భుతంగా సరిపోయింది. సంగీతం విషయంలో భన్సాలీ మార్క్ మరోసారి కనిపించింది. ఈ పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన మేకర్స్ వోహ్ రుత్బా, వోహ్ రౌబ్, వోహ్ జునూన్!' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. 'లవ్ వార్' చిత్రం 2027 జనవరి 21న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమాను హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు.

# 'మిస్ కాళికా మిస్సింగ్' పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి



జె ఎస్ వి వి ఎంటర్ టైన్ మెంట్స్ మరియు ఎస్ఎస్ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం "మిస్ కాళికా మిస్సింగ్". సత్య ధనేకుల దర్శకత్వంలో రామకృష్ణ, పదిమల యమున సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమా లన్నీ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా నిర్మా తలు రామకృష్ణ, యమునలు మాట్లాడుతూ "మా చిత్రం పూర్తి సస్పెన్స్‌తో సాగే ఎంటర్టైన్మెంట్ చిత్రం. మునిపెన్నడు చూడని కథనం తో ఈ మూవీ చిత్రీకరణ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. మ్యూజిక్ పరంగా ఈ చిత్రం డెఫినెట్ గా మంచి మార్కులు తెచ్చుకుంటుంది. ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది .ఈ చిత్రాన్ని అక్టోబర్ నెలలో ప్రేక్షకులు ముందుకు తీసుకు రావడానికి సన్నాహాలు చేస్తు న్నాము" అని అన్నారు .ఈ చిత్రంలో హీరో హీరో యిన్స్‌గా వినీత్ చంద్ర, డాలీషాతో పాటు ఎస్తేర్, అజయ్ ఘోష్, బ్రహ్మాజీ ,ఆలీ ,జ్యోతి, నాగ మహేష్, గుండు సుదర్శన్ తదితరులు నటించారు.

# 'మత్స్య' గ్లింప్స్ రిలీజ్



యంగ్ టాలెంటెడ్ హీరో వివస్వాన్ నటిస్తున్న ఫోక్ లోర్ అడ్వెంచర్ ఫిలిం "మత్స్య". ఈ చిత్రంతో వివస్వాన్ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్నారు. ఈ చిత్రాన్ని జి.బి.ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సంహిత గణపతి ఇంటూరి నిర్మిస్తున్నారు. రవి గోలి, తేజ కనకాల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ రోజు 'మత్స్య' సినిమా అఫీషియల్ గ్లింప్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ టాప్ క్వాలిటీ విజువల్స్, వీఎఫ్ఎక్స్‌తో ఒక కొత్త సినిమాటిక్ వరల్డ్ ను పరిచయం చేసింది.

అమ్మా కొత్త బెడ్ టైమ్ కథ చెప్పమ్మా..! అంటూ బాబు అమ్మను అడగగా, ఒక ఫిష్ కథ చెప్పనా అంటూ అమ్మ చెప్పే డైలాగ్ తో "మత్స్య" గ్లింప్స్ మొదలవుతుంది. ఎన్నో వింతలు, అద్భుతాలు, ఒక ట్రావెలర్ ఉండే ఆ కథను అమ్మ చెబుతుంటే హీరో క్యారెక్టర్ ను కలర్ ఫుల్ గా పరిచయం చేశారు. గ్లింప్స్ లో వివస్వాన్ స్టైలిష్ లుక్, అప్పీయరెన్స్, బాడీ లాంగ్వేజ్ తో ఆకట్టుకుంటున్నారు. ఈ చిత్రంతో ఒక ప్రామిసింగ్ యంగ్ హీరోగా వివస్వాన్ తెలుగు ప్రేక్షకుల ముందు కు వస్తున్న ఎక్స్ పెక్టే షన్స్ ఏర్పడు తున్నాయి. గ్లింప్స్ చివరలో హీరో ఉన్న బోట్ కింద నుంచి మిథికల్ ఫిష్ వెళ్లడం ఆసక్తి కలిగిస్తోంది. "మత్స్య" చిత్రంలో ఫోక్ లోర్, అడ్వెంచర్ వంటి అంశాలను మేళవించి ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపించ బోతు న్నట్లు గ్లింప్స్ తో తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# 'జార్జ్ క్రిష్' లో హీరోయిన్‌గా మానస వారణాసి



'నారీ నారీ నడుమ మురారీ', 'బైకర్' విజయాలతో జోష్‌లో ఉన్న చార్మింగ్ స్టార్ శర్వానంద్, దర్శకుడు శ్రీను వైట్లతో తొలి సారిగా చేతులు కలిపారు. వీరి కాంబినేషన్‌లో 'జార్జ్ క్రిష్' పండుగ సీజన్‌లో కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అలరించ బోతోంది. ఏటీవీ సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని అనిల్ సుంకర ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుం డగా, అజయ్ సుంకర సహ నిర్మాతగా వ్యవహరి స్తున్నారు. ఈ చిత్రం 2027 జనవరి 14న సంక్రాంతికి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఘనంగా విడుదల కానుంది. గతంలో విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కలర్‌ఫుల్ ఫెస్టివ్ లుక్ ఆకట్టుకుంది. అందులో శర్వానంద్ హీరోయిన్‌ను ఎత్తుకున్న సిల్హౌట్ ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమాలో మానస వారణాసి హీరోయిన్‌గా నటిస్తున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'కపుల్ ఫ్రెండ్లీ'తో సూపర్ హిట్ అందుకున్న మానస వారణాసి.. 'జార్జ్ క్రిష్'లో శర్వానంద్‌కు జోడీగా కనిపించనున్నారు. టైటిల్ పోస్టర్‌ను బట్టి సినిమాలో లవ్ స్టోరికి కీలక ప్రాధాన్యత ఉండబోతోంది. మానస పాత్ర కథలో కీలకంగా ఉండనుంది. ఫస్ట్ బ్లూస్టర్‌ను రేపు విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రానికి అటాప్ టెక్నికల్ టీమ్ పనిచేస్తోంది. కేవీ గుహన్ సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్‌గా, అమర్ రెడ్డి కుడుముల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు. నందు సవిరిగాన, గోపీ మోహన్ రైటింగ్ డిపార్ట్‌మెంట్‌లో భాగం కాగా, కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది.

25-09pg10.qxd:25-09pg10.qxd 1/1/02 6:10 AM Page 1



# టి20 వరల్డ్ ర్యాంకింగ్స్‌లో
# నం.1 ఇషాన్ కిషన్
## నంబర్2గా అభిషేక్‌శర్మ




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన నూతన ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలువురు ప్రముఖ క్రీడాకారులు తమ అద్భుతమైన ప్రదర్శనలతో ముందంజ వేసి అగ్రస్థానాలను కైవసం చేసుకున్నారు. ముఖ్యంగా టీ20, వన్డే ఫార్మాట్లలో బ్యాటింగ్, బౌలింగ్ అలాగే ఆల్‌రౌండర్ విభాగాల్లో హోరాహోరీ పోటీ కొనసాగుతుండగా, ఈ తాజా ర్యాంకింగ్స్ ఆశ్చర్యపరచాయి. టీ20 ఐసీసీ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున ఇషాన్ కిషన్ 904 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, అభిషేక్ శర్మ 893 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అలాగే పాకిస్థాన్‌కు చెందిన సాహిబ్జాదా ఫర్హాన్ మూడో స్థానంలో నిలిచాడు. ఇక టీ20 బౌలింగ్ విభాగంలో పాకిస్థాన్ ఆటగాడు అబ్రార్ అహ్మద్ 736 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానానికి చేరుకోగా, రషీద్ ఖాన్ రెండో స్థానానికి పడిపోయాడు. ఆస్ట్రేలియా స్పిన్నర్ జంపా మూడో స్థానంలో ఉన్నాడు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి ఏడో స్థానంలో, జస్ప్రీత్ బుమ్రా పదో స్థానంలో నిలిచారు. ఇక ఆల్ రౌండర్ల విభాగంలో జింబాబ్వే ఆటగాడు సికందర్ రజా 321 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో కొనసాగుతుండగా, పాకిస్థాన్‌కు చెందిన సాయిమ్ అయూబ్ రెండో స్థానంలో, ఇంగ్లాండ్ ఆటగాడు విల్ జాక్స్ మూడో స్థానంలో ఉన్నారు. భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఏడో స్థానంలో కొనసాగుతున్నారు. అలాగే వన్డే ఆల్‌రౌండర్ల విభాగంలో అఫ్గానిస్థాన్ ఆటగాడు అజ్మతుల్లా ఒమర్జాయ్ 337 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, సికందర్ రజా రెండో స్థానంలో, బంగ్లాదేశ్ ఆటగాడు మెహిదీ హసన్ మిరాజ్ మూడో స్థానంలో నిలిచారు. భారత స్టార్ ఆటగాడు అక్షర్ పటేల్ తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నారు. ఈ తాజా ప్రదర్శనలు ఆటగాళ్ల మధ్య పోటీని మరింత ఆసక్తికరంగా మార్చాయి.

## ఆస్ట్రేలియాతో అనధికారిక టెస్ట్..
# విజయం దిశగా భారత్

**పుదుచ్చేరి:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో భారత్ పట్టు బిగించింది. పుదుచ్చేరి వేదికగా గురువారం జరిగిన ఈ మ్యాచ్‌లో 363 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు భారత్ బౌలర్లు షాకిచ్చారు. స్పిన్నర్ తనుష్ కొటియన్, పేసర్ తుషార్ దేశ్‌పాండేలు ఆసిస్ ఓపెనర్లు సామ్ కాన్‌స్టాస్ (20), క్యాంప్‌బెల్ కెల్లవే (0)లను పెవిలియన్‌కు పంపారు. దీంతో మూడో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా తమ రెండో ఇన్నింగ్స్‌లో రెండు వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో నాథన్ మెక్‌స్వీనీ (23), పీటర్ హ్యాండ్స్‌కోంబ్ (0) ఉన్నారు. ఈ మ్యాచ్‌లో భారత్ గెలవాలంటే మిగిలిన 8 వికెట్లు పడగొట్టాల్సి ఉంది. అంతకు ముందు భారత్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 199 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్ సాయి సుదర్శన్ 39 పరుగులతో, వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ దేవదత్ పడిక్కల్ అర్థ శతకంతో ( 88 బంతుల్లో 59 పరుగులు) రాణించారు. అయతే తొలి ఇన్నింగ్స్‌లో భారీ ఆధిక్యం లభించడంతో పడిక్కల్ సేన ప్రత్యర్థి ముందు భారీగా లక్ష్యాన్ని ఉంచగలిగింది. ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 334 పరుగులు చేయగా, దానికి సమాధానంగా పర్యాటక జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌లో 19 పరుగులకే కుప్పకూలింది.



# కబడ్డీలో అజేయ భారత్
## చైనీస్ తైపీ 37-21తో ఓటమి

**ఐచినగోయా:** ఆసియా క్రీడల పురుషుల కబడ్డీలో భారత్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. టోకాయ్ జిమ్నాసియంలో గురువారం జరిగిన గ్రూప్ ఎ చివరి మ్యాచ్‌లో చైనీస్ తైపీని 37-21 తేడాతో ఓడించి, పురుషుల కబడ్డీ పోటీలలో భారత్ తన అజేయ పరంపరను కొనసాగించింది. భారత్ దూకుడుగా ఆటను ప్రారంభించగా, అస్లాం ఇనామ్‌దార్, రాహుల్ సేథ్‌పాల్ సమర్థవంతంగా కలిసికట్టుగా చైనీస్ తైపీ రైడర్లపై ఒత్తిడి తెచ్చారు. సేథ్‌పాల్ యొక్క యాంకిల్ హోల్డ్స్ ప్రత్యేకంగా ఉపయోగపడటంతో, భారత్ త్వరగా పట్టు సాధించి, తొలి దశలోనే ఆల్‌అవుట్ చేసింది. చైనీస్ తైపీ సూపర్ టాకిల్స్‌తో పోరాడి పోటీలో నిలిచింది, కానీ భారత్ రైడింగ్, డిఫెన్స్ రెండింటి ద్వారా పాయింట్లను జోడిస్తూనే ఉంది. రెండవ ఆల్‌అవుట్ భారత్ ఆధిక్యాన్ని మరింత పెంచింది, దీంతో అర్ధభాగం ముగిసేసరికి ఆ జట్టు 23-11తో ఆధిక్యంలో నిలిచింది. తర్వాత చైనీస్ తైపీ బోనస్ పాయింట్ల ద్వారా అంతరాన్ని తగ్గించుకోవడానికి ప్రయత్నించగా, దేవాంక్ దలాల్, అయన్ లోచ్‌చాబ్ భారత దాడిని కొనసాగించారు. భారత్ మరో ఆల్‌అవుట్ సాధించి, మ్యాచ్‌పై తమ పట్టును మరింత బలపరుచుకుంది. చివరి దశలలో భారత రక్షణ విభాగం క్రమశిక్షణతో వ్యవహరించి, రైడర్లు పాయింట్లు సాధిస్తూనే ఉన్నప్పటికీ చైనీస్ తైపీకి స్కోరింగ్ అవకాశాలను పరిమితం చేసింది. భారత్ మూడు బోనస్ పాయింట్లు, ఆరు ఆల్‌అవుట్ పాయింట్లతో ముగించగా, చైనీస్ తైపీ తొమ్మిది బోనస్ పాయింట్లు, రెండు సూపర్ టాకిల్స్‌ను నమోదు చేసింది.

## జిమ్నాస్టిక్స్ వాల్ట్ ఫైనల్‌లో
# నం.6లో ప్రణతి

**నాగోయా:** ఐచినాగోయా ఆసియా క్రీడల్లో గురువారం జరిగిన మహిళల వాల్ట్ ఫైనల్‌లో భారత జిమ్నాస్ట్ ప్రణతి నాయక్ ఆరో స్థానంలో నిలిచారు. 2023 హాంగ్జౌ ఎడిషన్‌లో ఆమె సాధించిన ఎనిమిదో స్థానంతో పోలిస్తే ఇది రెండు స్థానాలు మెరుగుపడింది. ఆసియా క్రీడలలో పోటీ పడుతున్న ఏకైక భారతీయ జిమ్నాస్ట్ అయిన 31 ఏళ్ల టోక్యో ఒలింపియన్, నగోయా సిటీ జనరల్ జిమ్నాసియంలోని



రెయిన్‌బో హాల్‌లో 13.100 మొత్తం స్కోరును నమోదు చేసింది. ప్రణతి తన రెండు వాల్ట్‌లలోనూ 12.900 సమానమైన స్కోరును సాధించింది. ఆమె మొత్తం స్కోరుకు 0.20 బోనస్ జోడించడానికి ముందు, ప్రతి ప్రయత్నానికి 4.4 క్లిష్టత స్కోరు మరియు 8.500 అమలు మార్కును పొందింది. అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో 12.916 స్కోరుతో ఏడో స్థానంలో నిలిచిన ప్రణతి ఎనిమిది మంది జిమ్నాస్టలతో కూడిన ఫైనల్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. మెడల్ రౌండ్‌కు అర్హత సాధించేందుకు ఆమె తన మొదటి వాల్ట్‌లో 13.000, రెండవ వాల్ట్‌లో 12.433 స్కోరు సాధించింది.

# ఆసియా క్రీడలు:



## స్కీట్‌లో అనంత్‌జీత్, ధాలివాల్‌కు పతకం

**నగోయా:** 2026 ఆసియా క్రీడల్లో స్కీట్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత క్రీడాకారులు అనంత్‌జీత్ సింగ్ నరుకా-పరినాజ్ ధాలివాల్ ద్వయం కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. ఐచినగోయాలో గురువారం జరిగిన ఈ క్రీడల్లో భారత జంట 48 షాట్లకు 44 హిట్లు సాధించి, దక్షిణ కొరియా స్కోరును సమం చేసింది. అయితే, క్వాలిఫైయింగ్ స్కోరు 143, భారత్ 138 కంటే ఎక్కువగా ఉండటంతో టైబ్రేకర్ ద్వారా కొరియా రజతాన్ని కైవసం చేసుకుంది. తొలి ఎనిమిది షాట్లలో ఏడు హిట్లు కొట్టి భారత్ పటిష్టంగా ప్రారంభించింది. నరుకా నాలుగు హిట్లతో నిలవగా, ధాలివాల్ ఒక హిట్‌ను మిస్ అయింది, చైనా, కొరియా రెండూ ఎనిమిది హిట్లతో తమ ఇన్నింగ్స్‌ను ప్రారంభించాయి. 16 షాట్‌ల తర్వాత, 14 హిట్‌లతో భారత్, దక్షిణ కొరియాతో సమంగా నిలిచింది. మూడో సిరీస్ తర్వాత, భారత్ 21 హిట్‌లతో ఖతార్ కంటే మూడు పాయింట్లు ముందుండగా, చైనా, కొరియాలు వరుసగా 23, 22 హిట్‌లు సాధించాయి. 32 షాట్ల తర్వాత చైనా, కొరియా 30 పాయింట్లతో సమంగా నిలవగా, భారత్ 29 పాయింట్లతో ఒక హిట్ వెనుకబడింది. జాంగ్ కూ నాలుగు టార్గెట్‌లను కొట్టడంతో కొరియా కూడా 44 పాయింట్లతో ముగించింది. ఫైనల్ సిరీస్‌లో చైనా ఐదు హిట్స్ జోడించి 45 పాయింట్లతో ముగించింది. టై అవ్వడంతో మెరుగైన క్వాలిఫైయింగ్ స్కోరు కారణంగా కొరియా రజతం, భారత్ కాంస్యం కైవసం చేసుకుంది.



# మహిళల 'వుషు'లో రోషిబినాకు రజతం

**నగోయా, జపాన్:** మహిళల వుషులో భారత్ క్రీడాకారిణి రోషిబినా దేవి రజత పతకాన్ని సాధించింది. గురువారం జరిగిన ఫైనల్‌లో చైనాకు చెందిన జాంగ్ జియావోయు చేతిలో 0-2 తేడాతో ఓడిపోయిన రోషిబినా నవోరెమ్, ఆసియా గేమ్స్ 2026 మహిళల 60 కేజీల సాండా ఈవెంట్‌లో రజతాన్ని కైవసం చేసుకుంది. రోషిబినా తన ప్రచారాన్ని మకావుకు చెందిన చూ మాన్ సిన్‌పై క్వార్టర్ ఫైనల్‌లో 5-0 తేడాతో విజయంతో ప్రారంభించి, ఆ తర్వాత సెమీఫైనల్‌లో ఇండోనేషియాకు చెందిన థానియా కుసుమానింగ్త్యాస్‌ను 2-0 తేడాతో ఓడించి స్వర్ణ పతక పోరులో తన స్థానాన్ని సురక్షితం చేసుకుంది. అయితే, జాంగ్ ఫైనల్‌లోని రెండు రౌండ్లలోనూ 5-0 తేడాతో గెలిచి స్వర్ణాన్ని కైవసం చేసుకుంది. దీంతో రెండో స్థానంలో ఉన్న రోషిబినాకు రజతం లభించింది. ఆమె సాధించిన రజత పతకంతో ఐచినగోయా క్రీడల్లో భారతదేశపు పతకాల సంఖ్య 14కు చేరింది. ఇందులో ఒక స్వర్ణం, ఆరు రజతాలు, ఏడు కాంస్యాలు ఉన్నాయి. ఆసియా క్రీడల్లో వుషులో భారతదేశానికి ఇది 11వ పతకం, ఇందులో ఒక స్వర్ణం, రెండు రజతాలు, ఎనిమిది కాంస్యాలు ఉన్నాయి. మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లాలోని క్వాసిఫైకి చెందిన రోషిబినా ఒక వ్యవసాయ కుటుంబం నుండి వచ్చింది. ఆమె ఇంఫాల్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క విదివీనిలో కోచ్ మైబమ్ ప్రేమ్‌కుమార్ సింగ్ ఆధ్వర్యంలో మహిళల 60 కేజీల సాండా విభాగంలో శిక్షణ పొందుతోంది.

# ఎన్ఎస్ఇ షేర్లకు భారీ జోరు
## దేశంలో 10వ అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా అవతరణ



**ముంబై, సెప్టెంబరు 24:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా షేర్లు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే భారీగా పుంజుకున్నాయి. దీంతో ఎన్ఎస్ఇ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.5 లక్షల కోట్లను దాటి, దేశంలో 10వ అత్యంత విలువైన లిస్టెడ్ కంపెనీగా నిలిచింది. గురువారం దలాల్ స్ట్రీట్‌లో ఎన్ఎస్ఇ షేర్లు స్వల్ప ప్రీమియంతో లిస్టయ్యాయి. బిఎస్ఇలో ఒక్కో షేర్ రూ.1,800 వద్ద లిస్టింగ్ కాగా, ఇది ఇష్యూ ధర రూ.1,785తో పోలిస్తే 0.84 శాతం ప్రీమియం. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ విలువ సుమారు రూ.4.45 లక్షల కోట్లుగా ఉంది. అయితే లిస్టింగ్ అనంతరం ఎన్ఎస్ఇ షేర్లలో కొనుగోళ్ల జోరు పెరిగింది. షేర్ ధర 5 శాతానికి పైగా పెరిగి రూ.1,878 గరిష్ఠ స్థాయిని తాకింది. దీంతో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4.56 లక్షల కోట్లను దాటింది. ఈ పెరుగుదలతో ఎన్ఎస్ఇ మార్కెట్ విలువ పరంగా హిందుస్థాన్ యూనిలీవర్, సన్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ వంటి ప్రముఖ సంస్థలను అధిగమించింది. బిఎస్ఇ మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రస్తుతం సుమారు రూ.1.31 లక్షల కోట్లుగా ఉంది. దీంతో రెండు స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల మధ్య మార్కెట్ విలువలో గణనీయమైన వ్యత్యాసం కనిపిస్తోంది. ఎన్ఎస్ఇ ఐపిఒ ఈనెల 17 నుంచి 21 వరకు సబ్‌స్క్రిప్షన్‌కు అందుబాటులో ఉంది. మొత్తం ఇష్యూ 5.71 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రూ.22,568.94 కోట్ల ఇష్యూ పరిమాణానికిగాను రూ.90,287.33 కోట్ల విలువైన బిడ్లు వచ్చాయి. 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా తీసుకొచ్చిన రూ.27,870 కోట్ల ఐపిఒ తర్వాత, భారతదేశంలో ఇది రెండో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచింది. 2022లోవచ్చిన ఎల్ఐసి రూ.21,000 కోట్ల ఐపిఒ మూడో అతిపెద్ద ఇష్యూగా ఉంది.

అయితే హ్యుందాయ్ మోటార్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు లిస్టింగ్ సమయంలో డిస్కౌంట్‌తో ప్రారంభం కాగా, ఎన్ఎస్ఈ షేర్లు మాత్రం దాదాపు 1 శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. మరోవైపు, ఎన్ఎస్ఇ షేర్లలో ఈ ర్యాలీ కొనసాగుతున్న సమయంలోనే దేశీయ స్టాక్‌మార్కెట్‌లో భారీ పతనం నమోదైంది. గురువారం బెంచ్‌మార్క్ సూచీలు రెండూ సుమారు 1.6శాతం చొప్పున పడిపో యాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,100 పాయింట్లకు పైగా పతనం కాగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 23,100 స్థాయి దిగువకు జారింది. మార్కెట్ మొత్తం ఒత్తిడిలో ఉన్నప్పటికీ, ఎన్ఎస్ఇ షేర్లు మాత్రం లిస్టింగ్ అనంతరం కొనుగోళ్ల మద్దతుతో గణనీయంగా లాభపడ్డాయి.

# స్టాక్ మార్కెట్లలో భారీ పతనం
## 1,200 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




**ముంబయి, సెప్టెంబరు 24:** భారత స్టాక్ మార్కెట్లు గురువారం భారీ నష్టాలను చవిచూ శాయి. ప్రధాన సూచీలు 1.5 శాతానికి పైగా పడిపోగా, సెన్సెక్స్ ఏకంగా 1,200 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఇన్వెస్టర్ల సంపద సుమారు ఐదు లక్షలకోట్లకుపైగా ఆవిరి అయింది. సెన్సెక్స్ 1,247.17పాయింట్లు క్షీణించి 73,580.54 వద్ద కొనసాగింది. నిఫ్టీ 383.70 పాయింట్లు నష్టంతో 23,063.10 వద్ద ఉంది. దాదాపు అన్ని ప్రధాన రంగాల సూచీలు నష్టాల్లో కొనసాగాయి. నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.53శాతం, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 2.08 శాతం పడిపోయాయి. గురువారం ముడిచమురు ధరలు దాదాపు 3 శాతం పెరిగి మరోసారి బ్యారెల్‌కు 106 డాలర్ల స్థాయిని తాకాయి. అధిక చమురు ధరలు భారత్‌కు ప్రతి కూలంగా మారే అవకాశం ఉంది. దీనివల్ల దిగుమతి బిల్లు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణ భయాలు తీవ్రమవుతాయి. అదే సమయంలో కంపెనీల లాభదాయకతపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. అమెరికాలో సెప్టెంబర్‌లో వ్యాపార కార్యకలాపాలు ఐదేళ్లకు పైగా కాలంలో అత్యంత వేగంగా వృద్ధి చెందినట్లు గణాంకాలు వెల్లడిం చాయి. కొత్త ఆర్డర్లలో భారీ పెరుగుదల ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. ఈ గణాంకాల ప్రభావంతో అమెరికా 10 యేళ్ల ట్రెజరీ బాండ్ ఈల్డ్ 2007 తర్వాత అత్యధిక స్థాయికి చేరింది. మరోసారి వడ్డీ రేట్ల పెంపు జరిగే అవకాశాలపై మార్కెట్లలో అంచనాలు పెరిగాయి. దీనితో పెట్టుబడిదారుల్లో రిస్క్ తగ్గించే ధోరణి కనిపించింది. బ్యాంకులు, బీమా సంస్థల షేర్లు మార్కెట్ పతనానికి ప్రధానంగా కారణమయ్యాయి. పాలసీ కమీషన్ల చెల్లింపులపై పరిమితులు విధించడంతో పాటు, ఉత్పత్తి సంక్లిష్టతకు అనుగుణంగా కమీషన్లను నిర్ణయించడం, లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీల కమీషన్లను పాలసీ మొదటి సంవత్సరానికే పరిమితం కాకుండా విస్తరించేలా నిబంధనల్లో మార్పులు చేయాలని ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది. మధ్యాహ్నం ట్రేడింగ్‌లో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లు 2 శాతం వరకు నష్టపోయాయి. యాక్సిస్ బ్యాంక్ షేరు 3.5 శాతం, హెచ్‌డిఎఫ్‌సిబ్యాంక్ షేరు 1.3 శాతం చొప్పున పడిపోయాయి. అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి బలహీనంగా కొనసాగింది. గురువారం రూపాయి 11 పైసలు క్షీణించి డాలర్‌కు రూ.95.84 వద్దకు చేరింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా ముడిచమురు ధరలు భారీగా పెరగడం, అమెరికా బాండ్ ఈల్డ్స్‌తో పాటు డాలర్ విలువ పెరగడం రూపాయిపై ఒత్తిడిని పెంచాయి. బంగారం ధరలు కూడా భారీగా పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్సుకు 4,300 డాలర్ల దిగువన కొనసాగుతూ 4,288 డాలర్ల వద్ద ఉంది. అమెరికా ట్రెజరీ ఈల్డ్స్ కారణంగా బంగారం ధర లపై రెండు వైపులా ఒత్తిడి పెరిగింది. దేశీయంగా ఎంసీఎక్స్‌లో బంగారం 10 గ్రాములకు రూ.1,50, 900 స్థాయికి పడిపోయింది. మార్కెట్లు మొత్తం నష్టాల్లో ఉన్నప్పటికీ, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా షేర్లు ట్రేడింగ్ ప్రారంభించిన రోజే 5.21 శాతం వరకు లాభపడ్డాయి. ఎన్ఎస్ఇ షేరు ఇష్యూ ధర రూ.1,785తో పోలిస్తే 0.84 శాతం పెరిగి రూ.1,800 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. అనంతరం రూ.1,878కు చేరి ఇష్యూ ధరతో పోలిస్తే 5.21 శాతం లాభాన్ని నమోదు చేసింది. అమెరికా 10 యేళ్ల ట్రెజరీ ఈల్డ్ సుమారు 5.11 శాతానికి పెరగడం, ముడిచమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లకు పైగా కొనసాగడం, భౌగోళిక రాజకీయ అనిశ్చితి ఇవన్నీ ద్రవ్యోల్బణం, రుణ వ్యయాలు, ప్రపంచవ్యాప్తంగా వడ్డీ రేట్ల తగ్గింపు వేగంపై ఆందోళనలను పెంచుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీంతో ముఖ్యంగా వడ్డీ రేట్లకు సున్నితమైన రంగాల్లో పెట్టుబడిదారులు రిస్క్‌ను తగ్గిస్తున్నారు. ముడిచమురు ధరలు, ప్రపంచ బాండ్ ఈల్డ్స్‌పై మరింత స్పష్టత వచ్చే వరకు మార్కెట్లలో అస్థిరత అధికంగా కొనసాగే అవకాశం ఉంది.

# బీమా సంస్థల నిర్వహణ వ్యయాలపై ఐఆర్‌డిఎఐ నజర్




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** బీమా రంగంలో పంపిణీ వ్యవస్థలో సంస్కరణలకు సంబంధించి భారత బీమా నియంత్రణ, అభివృద్ధి ప్రాధికార సంస్థ ఐఆర్‌డిఎఐ కీలక ప్రతిపాదనలు చేసింది. బీమా సంస్థల స్థాయిలో నిర్వహణ వ్యయాలు విధించే పరిమితులను దశలవారీగా తగ్గించేందుకు ఐదేళ్ల ప్రణాళికను ప్రతిపాదించింది. ప్రతిపాదిత విధానం ప్రకారం, సాధారణ బీమా సంస్థలకు ప్రస్తుతం ఉన్న స్థూల ప్రత్యక్ష ప్రీమియం ఆదాయంలో 30 శాతంగా ఉన్న ఈవోఎం పరిమితిని 20 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. జీవిత బీమా సంస్థల విషయంలో ఈవోఎం పరిమితిని ఎంజిడిపిఐలో 12.5 శాతానికి తీసుకురావాలని ఐఆర్‌డిఎఐ ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉత్పత్తిస్థాయి పరిమితులకు బదులుగా ఈ సంస్థ స్థాయి పరిమితిని తీసుకురావాలని సూచించింది. అదే సమయంలో ఈవోఎంను లెక్కించే విధానంలోనూ మార్పులు చేయాలని నియంత్రణ సంస్థ ప్రతిపాదించింది. అలాగే తప్పనిసరి వ్యయ ఆడిట్లు, ప్రజలకు వెల్లడించాల్సిన వివరాలు వంటి నిబంధనలను ప్రవేశపెట్టాలని పేర్కొంది. బీమా సంస్థలు నిర్దేశిత పరిమితులను ఇతర మార్గాల ద్వారా తప్పించుకోకుండా చూడటంతో పాటు, వ్యయాల్లో మరింత పారదర్శకత తీసుకురావడం ఈ చర్యల ప్రధాన ఉద్దేశంగాఉంది. డిస్ట్రిబ్యూటర్లకు చెల్లించే కమిషన్లు, రివార్డులపై స్పష్టమైన పరిమితులు విధించే ప్రతిపాదననుకూడా చేసింది. ఈ విధానంలో డిస్ట్రిబ్యూటర్లకు చెల్లించే పారితోషికం పలుఅంశాల ఆధారంగా నిర్ణయించబడుతుంది. ఉత్పత్తి సంక్లిష్టత, దానిని విక్రయించేందుకు అవసరమైనకృషి, పంపిణీవ్యవస్థ,సంబంధిత ఉత్పత్తిలేదా వ్యాపారవిభాగం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. డిస్ట్రిబ్యూటర్లకుచేసే అన్ని రకాల చెల్లింపులను సంబంధితపరిమితిని నిర్ణయించేటప్పుడు లెక్కలోకి తీసుకోవాలని ప్రతిపాదించింది.

# టెక్ స్టార్టప్‌లకు 9 నెలల్లో 10.3 బిలియన్ డాలర్ల నిధులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 24:** భారత టెక్ స్టార్టప్‌లకు ఈ యేడాది తొమ్మిది నెలల్లో మొత్తం 10.3 బిలియన్ డాలర్ల నిధులు సమీకరించాయి. గత యేడాది ఇదే కాలంలో సమీకరించిన 9.7 బిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 7 శాతం పెరుగుదల. మార్కెట్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ ట్రాక్సన్ డేటా ప్రకారం, ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్స్, ఫిన్‌టెక్, ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం పెట్టుబడులు పెరిగినప్పటికీ, ఫండింగ్ రౌండ్లు, తొలిసారి పెట్టుబడులు పొందిన కంపెనీలు, కొత్తగా యూనికార్న్ స్థాయికి చేరిన సంస్థల సంఖ్యలో గణనీయమైన తగ్గుదల నమోదైంది. 2026 తొలి తొమ్మిది నెలల్లో మొత్తం 1,134 ఫండింగ్ రౌండ్లు జరిగాయి. గత యేడాది ఇదే కాలంలో నమోదైన 1,838 రౌండ్లతో పోలిస్తే ఇది 38 శాతం తక్కువ. పెట్టుబడులు ప్రధానంగా పెద్ద డీల్స్ చుట్టూ కేంద్రీకృతమయ్యాయి. ఈ కాలంలో 100 మిలియన్ లేదా అంతకంటే ఎక్కువ విలువైన 18 ఫండింగ్ రౌండ్లు జరిగాయి. తొమ్మిది నెలల్లో భారత్‌లో ఆరు కొత్త యూనికార్న్ కంపెనీలు ఏర్పడ్డాయి. గత యేడాది ఇదే కాలంలో నాలుగు యూనికార్న్లు మాత్రమే ఏర్పడగా, ఈసారి వాటి సంఖ్య 50 శాతం పెరిగింది. యూనికార్న్ స్థాయికి చేరుకునే ముందు ఈ కంపెనీలు సగటున 101 మిలియన్‌డాలర్ల నిధులు సమీకరించాయి. 2025 తొలి తొమ్మిది నెలల్లో ఈ సగటు 205 మిలియన్లుగా ఉండేది. అంటే యూనికార్న్ స్థాయికి చేరేందుకు అవసరమైన ముందస్తు నిధుల పరిమాణం గణనీయంగా తగ్గింది. స్టార్టప్‌ల ఎగ్జిట్ మార్కెట్‌లో కూడా పలు మార్పులు కనిపించాయి. 2026లో ఇప్పటివరకు 29 ఐపీఓలు జరిగాయి. గత ఏడాదితో పోలిస్తే ఈ సంఖ్యలో ఎలాంటి మార్పు లేదు. అయితే కంపెనీల కొనుగోళ్లు 31 శాతం తగ్గి 91కు చేరాయి. గత ఏడాది ఇదే కాలంలో 131 కొనుగోళ్లు జరిగాయి. అదే సమయంలో కంపెనీలు తమ ప్రారంభ దశల నుంచి ఐపిఒ లేదా కొనుగోలు దశకు చేరుకునే సమయం గణనీయంగా తగ్గింది. భారత టెక్ స్టార్టప్‌లకు పెట్టుబడులు సమీకరించే ప్రధాన కేంద్రంగా బెంగళూరు తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. తొమ్మిది నెలల్లో బెంగళూరుకు 4.4 బిలియన్ టెక్ పెట్టుబడులు వచ్చాయి. ఇది దేశవ్యాప్తంగా వచ్చిన మొత్తం టెక్ పెట్టుబడుల్లో 43 శాతం. గత యేడాది ఇదే కాలంలో బెంగళూరు వాటా 38 శాతంగా ఉంది. ముంబై 1.8 బిలి యన్ల పెట్టుబడులతో 18 శాతం వాటాను సాధిం చింది. గురుగ్రామ్ 1.6 బిలియన్ల పెట్టుబడులతో మూడో స్థానంలో నిలిచింది. గురుగ్రామ్ వాటా గత ఏడాది 8 శాతం ఉండగా, ఈసారి 16 శాతానికి రెట్టింపు అయింది.


SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సెంట్రల్ రిక్రూట్‌మెంట్ & ప్రమోషన్ డిపార్ట్‌మెంట్
కార్పొరేట్ సెంటర్, ముంబై
ఫోన్: 022-22820427

అప్లై చేయడానికి QRని స్కాన్ చేయండి

**కాంట్రాక్ట్ ప్రాతిపదికన స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్‌ల నియామకం**

కాంట్రాక్ట్ ప్రాతిపదికన క్రింద పోస్టుల కోసం అర్హులైన భారతీయ పౌరుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి.

| క్రమ సంఖ్య | పదవి పేరు | ఖాళీలు | గరిష్ఠ వయస్సు (సంవత్సరాలలో) (31.08.2026 నాటికి) |
|---|---|---|---|
| ప్రకటన నం. CRPD/SCO/2026-27/20 (కాంట్రాక్ట్ పొజిషన్) | | | |
| 1 | డీన్, ఎస్‌బిఐఎల్ కోల్‌కతా | 01 | 55 |
| 2 | ఫ్యాకల్టీ, ఎస్‌బిఐఎల్ కోల్‌కతా | 01 | 55 |
| 3 | మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ఎస్‌బిఐఎల్ కోల్‌కతా | 01 | 40 |
| ప్రకటన నం. CRPD/SCO/2026-27/22 (కాంట్రాక్ట్ పొజిషన్) | | | |
| 1 | డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ (ఐటి రిస్క్) | 02 | 45 |
| 2 | అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐటి రిస్క్) | 02 | 42 |

అర్హతా ప్రమాణాలు (వయస్సు, అనుభవం, ఉద్యోగ ప్రొఫైల్ మొదలైనవి), చెల్లించవలసిన ఫీజు మరియు ఇతర వివరాల కోసం బ్యాంక్ వెబ్‌సైట్ https://sbi.bank.in/web/careers/current-openings లో లాగ్‌ఆన్ అయ్యి, ఆన్‌లైన్‌లో దరఖాస్తుని నింపి ఆన్‌లైన్ ఫీజు లింక్ ద్వారా దరఖాస్తు ఫీజును చెల్లించండి. దరఖాస్తు మరియు ఫీజు చెల్లింపు వివరాలతో పాటు అర్హతలని నిర్ధారించు కొనుటకు మరియు పూర్తి వివరాల కొరకు ప్రకటనను చూడండి. ఏవైనా సందేహాలు ఉన్నచో, దయచేసి మాకు – "CONTACT US" —> "Post Your Query" లింకు ద్వారా వ్రాసి పంపండి. ఈ లింకు మీకు బ్యాంకు వెబ్ సైట్ (https://sbi.bank.in/web/careers/post-your-query)లో లభించును.

- ఆన్ లైన్ లో దరఖాస్తు చేయుటకు మరియు ఫీజు చెల్లింపు తేదీ : 16.09.2026 నుండి 06.10.2026 వరకు.

స్థలం: ముంబై
తేదీ: 16.09.2026
మహానిర్వహణాధికారి (ఆర్‌పి & సీపిఎం)


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.